PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 149, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 20 - జూలై - 2026 , వెల రూ.5/-

## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు..

### అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు



ఢిల్లీ,: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు నిర్వహించే అఖిలపక్ష సమావేశం వివాదంలో చిక్కుకుంది. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన రెబల్ ఎంపీలు ఏర్పాటు చేసిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)కి ఆహ్వానం పంపడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు సమావేశాన్ని బహిష్కరించాయి. గుర్తింపులేని పార్టీని

## వాంగ్‌చుక్ ఆరోగ్యంపై ఇంకా పర్యవేక్షణ..

## ఆసుపత్రి బులెటిన్‌లో కీలక వివరాలు



21 రోజుల దీక్ష తర్వాత ఆసుపత్రిలో వాంగ్‌చుక్

ఆరోగ్యం నిలకడ.. రక్త పరీక్షల్లో కొన్ని మార్పులు

ఎయిమ్స్, సఫ్దర్‌జంగ్ వైద్యుల పర్యవేక్షణ

డిశ్చార్జ్ చేయాలని కోరిన భార్య

చికిత్సపై పారదర్శకత లేదని ఆరోపణ

## జమ్ములో వరదల విధ్వంసం..11 మంది మృతి

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో నిన్న రాత్రి కురిసిన వర్షాలు భారీ విధ్వంసం సృష్టించాయి. పూంచ్, కిష్త్వార్‌లలో భారీ వర్షాల ఫలితంగా వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటివరకు 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. పూంచ్‌లోని సురాన్‌కోట్‌లో కొండచరియలు విరిగిపడటంతో ఒక ఇల్లు పూర్తిగా కుప్పకూలింది.





## రైతులకు నీళ్లు ఇచ్చేదాకా.. వదిలిపెట్టం: హరీశ్ రావు

రాజకీయం కోసం లక్షలాది మంది రైతుల ఉసురు పోసుకోవద్దంటూ ప్రభుత్వానికి హితవు

రైతన్నకు సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్

## రాజకీయాలపై కార్టూన్లు చూపే ప్రభావం ఎంతో గొప్పది. కార్టూనిస్ట్ శేఖర్ స్మారక అవార్డులు కళాకారులకు స్ఫూర్తి.. : కేటీఆర్

హైదరాబాద్, : రాజకీయ జీవితంలో ప్రతిరోజూ విమర్శలు, ప్రతి విమర్శల మధ్య గడుపుతున్న తమకు ఇలాంటి ఆహ్లాదకరమైన సాహిత్య, కళా వేదికల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కళాకారులు, రచయితలు, కవులు, చిత్రకారులతో మమేకమయ్యే అవకాశాలు అరుదుగా వస్తాయని, అలాంటి సందర్భాలు పాత జ్ఞాపకాలను, ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తాయని చెప్పారు. ప్రముఖ కార్టూనిస్ట్ శేఖర్ స్మారకార్థం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్టూనిస్ట్ శేఖర్ మెమోరియల్ అవార్డ్స్ 2026 ప్రదానోత్సవ సభ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేటీఆర్



ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలు అందజేశారు. కార్టూన్ విభాగంలో కార్టూనిస్ట్ ఎం. నారు, ఆర్టిస్టు విభాగంలో చిత్రకారుడు కూరెళ్ల శ్రీనివాస్ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా కార్టూనిస్టుల పాత్రపై

# గాంధీభవన్‌కు రావొద్దు.. నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

- ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు
- ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన
- గాంధీభవన్‌కు రావొద్దన్న సీఎం
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- ఉత్తమ 100 బీఎల్ఏలకు రాహుల్‌తో కలిపిస్తామని హామీ



హైదరాబాద్, : ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా మంత్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, చివరి బాధ్యత వారిపైనే ఉంటుందని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమన్వయ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడాన్ని అవకాశంగా మలుచుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నుంచి 10 మంది ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

## రామమందిరం విరాళాల కేసు.. మోదీకి రాహుల్, ఖర్గే లేఖ

స్వతంత్ర దర్యాప్తునకు డిమాండ్

ట్రస్ట్ లెక్కలు బహిర్గతం చేయాలన్న కాంగ్రెస్

భక్తుల్లో మోసపోయామన్న భావన కలుగుతోందని వెల్లడి

ప్రధాని మౌనం సరికాదన్న కాంగ్రెస్ అగ్రనేతలు

నియామకాలు కేంద్రం ఆధ్వర్యంలోనే జరిగాయని వ్యాఖ్య





## ఎస్పీ, బీఎస్పీలతో పొత్తుకు సిద్ధం

సహరాన్‌పూర్: ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని, ఇందుకోసం అఖిలేష్ యాదవ్ నాయకత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) లేదా

## టోక్యోలో సింధు తుపాన్.. చరిత్ర సృష్టించిన భారత స్టార్ షట్లర్



### జపాన్ ఓపెన్‌లో సింధు ఛాంపియన్

ఢిల్లీ: ఏడేళ్లుగా ఎదురుచూస్తున్న పెద్ద టైటిల్ ఎట్టకేలకు పీవీ సింధు చేతికి చేరింది. ఆతిథ్య దేశం అభిమానుల మధ్య, నాలుగుసార్లు జపాన్ ఓపెన్ విజేత అకానే యమగుచిని ఆమె సొంతగడ్డపైనే ఓడించి భారత స్టార్ షట్లర్ ఘన విజయం సాధించింది. జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నీలో తొలిసారి విజేతగా నిలవడమే కాదు.. ఈ ఘనత సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. టోక్యో మెట్రోపాలిటన్ జిమ్నేషియంలో ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో సింధు

## పీవీ సింధు విజయం.. భారత క్రీడా చరిత్రలో మరో మైలురాయి: పవన్ కల్యాణ్



అమరావతి, : జపాన్ ఓపెన్ సూపర్ 750లో అద్భుత విజయం సాధించినందుకు పీవీ సింధుకి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జపాన్ ఓపెన్ సూపర్ 750లో అకానె యమగుచిపై సింధు నిర్భయమైన ఆట ప్రదర్శించారని ప్రశంసించారు. భారతీయ ఛాంపియన్‌కు ఉండాల్సిన పట్టుదల,

# రామాయపట్నం పోర్టుపై జగన్ ట్వీట్... కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

- రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్
- భారీ నష్టానికి పోర్టును ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- రూ.4929 కోట్ల ప్రాజెక్టును రూ.1500 కోట్లకే అమ్ముతున్నారని విమర్శ
- టీడీపీ పెద్దల జేబులు నింపడానికే ఈ స్కామ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు
- ఇదేం అర్థశాస్త్రం అంటూ చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన జగన్



అమరావతి,: రామాయపట్నం పోర్టు విషయంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన రామాయపట్నం పోర్టును టీడీపీ పెద్దల జేబులు నింపేందుకు ఓ భారీ స్కామ్‌గా మార్చారని, రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించేందుకు సిద్ధమయ్యారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు.

మా హయాంలో పురోగతి... ఇప్పుడు ప్రైవేటుపరం

నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పోర్టులే కీలకమని భావించిన తమ ప్రభుత్వం, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని జగన్ గుర్తుచేశారు. ఈ మూడు పోర్టులకు సంబంధించి భూసేకరణ, అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అత్యంత క్లిష్టమైన పనులన్నీ తమ హయాంలోనే పూర్తయ్యాయని ఆయన వివరించారు. ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి,

# రాజకీయ జిల్లాలో వైసీపీ వీక్ అవుతోందా ?



అమరావతి, : ఉమ్మడి విశాఖ జిల్లాలో చూసినా లేక అనకాపల్లి జిల్లాగా ఏర్పడిన తరువాత చూసినా రాజకీయ చైతన్యం అంతా అనకాపల్లి చుట్టూనే ఉంటూ వస్తోంది. ఎంతో మంది దిగ్గజ నేతలు అనకాపల్లి నుంచి ఎమ్మెల్యేలుగా ఎంపీగా పోటీ చేశారు. అంతే కాదు జాతీయ స్థాయి నాయకుల సభలు సమావేశాలు రాజకీయ చర్చలు అన్నీ కూడా అనకాపల్లి కేంద్రంగానే సాగుతూ వచ్చాయి. మొదటి నుంచి కూడా రాజకీయ జిల్లాగా అనకాపల్లికి ఎంతో పేరు ఉంది. అలాంటి రాజకీయ ఖిల్లా అయిన అనకాపల్లిలో వైసీపీ వీక్ గా ఉంది అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అనకాపల్లి అంటేనే నాయకుల కేంద్రంగా చెబుతారు. అక్కడ నుంచే నాయకులు ఎంతో మంది తయారు అయ్యారు. ఎంపీలు ఎమ్మెల్యేలు మంత్రులు అయ్యారు. అలాంటి అనకాపల్లిలో ఇపుడు వైసీపీకి గట్టి నాయకుల కొరత పట్టి పీడిస్తోంది. సీనియర్ నేతలు అయితే పెద్దగా లేకపోవడం వల్ల వ్యూహాల లేమితో సతమతం అవుతోంది అని అంటున్నారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ వైసీపీ పుట్టుక నుంచి ఉంటూ ఆ పార్టీని బలోపేతం చేశారు. అయితే ఆయన 2014 ఎన్నికల తరువాత తప్పుకున్నారు. ప్రస్తుతం ఆయన జనసేన ఎమ్మెల్యేగా ఉన్నారు. దాంతో ఆ పార్టీని పటిష్టం చేసే పనిలో సీరియస్ గా పనిచేస్తున్నారు. అలాగే మరో సీనియర్ నేత మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కూడా వైసీపీ నుంచి వెళ్ళిపోయారు. ఆయన టీడీపీలో కొనసాగుతున్నారు. తన కుమారుడు రాజకీయ భవిష్యత్తు కోసం ఆయన వైసీపీ కంటే టీడీపీ బెటర్ అని ఈ వైపునకు వచ్చేశారు అని చెబుతారు. ఇక వైసీపీలో ఉన్న నాయకులు చూస్తే వారంతా

## 'ఏపీలో రైతాంగ సమస్యలను పార్లమెంట్‌లో చర్చించాలి'



ఏపీలో రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారన్న వైసీ..

రాష్ట్రంలో రైతాంగ సమస్యలను పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్

రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి

## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు..

మొదటి పేజి తరువాయి

నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)కి ఆహ్వానం పంపడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు సమావేశాన్ని బహిష్కరించాయి. గుర్తింపులేని పార్టీని అఖిలపక్ష సమావేశానికి ఎలా పిలిచారని ప్రశ్నించాయి. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ ఈ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్ అధికారిక గుర్తింపు లేని పార్టీకి సమావేశంలో చోటు కల్పించడం సరికాదన్నారు. పార్లమెంట్ అధికారిక వెబ్‌సైట్‌లో ఇప్పటికీ ఆ పార్టీ ఎంపీలు తృణమూల్ సభ్యులుగానే నమోదై ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో వారికి ప్రత్యేక పార్టీ హోదాతో ఆహ్వానం పంపడం అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. తృణమూల్‌కు చెందిన సుమారు 20 మంది రెబల్ ఎంపీలు ఇటీవల నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరారు. అయితే ఆ పార్టీకి ఇంకా అధికారిక గుర్తింపు లభించలేదు. ఈ అంశమే ఇప్పుడు అఖిలపక్ష సమావేశం చుట్టూ రాజకీయ చర్చకు దారి తీసింది. మరోవైపు ఎన్‌సీపీఐ పార్లమెంటరీ పక్ష నేత కాకోలి ఘోష్ దస్తిదార్ స్పందించారు. తమ పార్టీకి అఖిలపక్ష సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్‌లో తమ అభిప్రాయాలు వినిపించే అవకాశంగా దీన్ని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## వాంగ్‌చుక్ ఆరోగ్యంపై ఇంకా పర్యవేక్షణ..
## ఆసుపత్రి బులెటిన్‌లో కీలక వివరాలు

ఢిల్లీ,: 21 రోజుల నిరాహార దీక్ష తర్వాత ఆసుపత్రిలో చేరిన సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే పర్యవేక్షణ మాత్రం కొనసాగుతోందని వెల్లడించారు. బయటకు ఆయన సాధారణంగానే కనిపిస్తున్నా.. దీర్ఘకాలం ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరంలో దుష్పరిణామాలు ఇంకా పూర్తిగా సద్దుమణగలేదని వైద్యులు చెబుతున్నారు. అందుకే ఆయన్ను నిపుణుల బృందం నిరంతరం గమనిస్తోందన్నారు. ఎలాంటి ఇబ్బంది తలెత్తినా వెంటనే చికిత్స అందించేలా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. ఢిల్లీలోని వీఎంఎంసీ-సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి ఆదివారం విడుదల చేసిన ఆరోగ్య బులెటిన్‌లో ఈ విషయాలు వెల్లడించింది. ప్రస్తుతం ప్రాణాధార సూచీలు స్థిరంగానే ఉన్నాయని తెలిపింది. అయితే రక్త పరీక్షల్లో కొన్ని విలువలు ఇంకా సాధారణ స్థాయికి చేరలేదని వివరించింది. దీర్ఘకాల నిరాహార దీక్ష శరీరంలోని పలు వ్యవస్థలపై ప్రభావం చూపుతుందని, అందుకే నిరంతర వైద్య పర్యవేక్షణ తప్పనిసరి అని పేర్కొంది. సఫ్దర్‌జంగ్ వైద్యులతో పాటు ఎయిమ్స్ నిపుణులు కూడా వాంగ్‌చుక్ ఆరోగ్యాన్ని పరిశీలిస్తున్నారు. ఆయన పరిస్థితిని గంట గంటకూ అంచనా వేస్తూ చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఎలాంటి ప్రమాద సూచనలు కనిపించకపోయినా, దీక్ష ప్రభావం ఒక్కసారిగా బయటపడే అవకాశం ఉండటంతో వైద్య బృందం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అవసరమైన పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ఆరోగ్య పరిస్థితిని అంచనా వేస్తోంది. ఇదిలా ఉండగా చికిత్సపై పారదర్శకత లేదంటూ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె. ఆంగ్మో ఆసుపత్రి యాజమాన్యానికి లేఖ రాశారు. తమ కుటుంబం ఎంపిక చేసిన వైద్య కేంద్రానికి తరలించేందుకు వీలుగా వీలైనంత త్వరగా డిశ్చార్జి ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ఈ అభ్యర్థనపై ఆసుపత్రి నుంచి ఇంకా అధికారిక స్పందన రాలేదు. జంతర్‌మంతర్‌లో కొనసాగుతున్న ఆందోళనలో భాగంగా వాంగ్‌చుక్ జూన్ 28న నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. 21 రోజుల పాటు ఆహారం తీసుకోకపోవడంతో ఆరోగ్యం క్షీణించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు, వైద్యుల సూచనల మేరకు శనివారం తెల్లవారుజామున పోలీసులు ఆయనను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో అక్కడున్న ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేశారు. జూన్ 6 నుంచి కొనసాగుతున్న ఈ నిరసనలో నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది.

## జమ్ములో వరదల విధ్వంసం..11 మంది మృతి

మొదటి పేజి తరువాయి

పూంచ్‌లోని సురాన్‌కోట్‌లో కొండచరియలు విరిగిపడటంతో ఒక ఇల్లు పూర్తిగా కుప్పకూలింది. దీంతో శిథిలాల కింద చిక్కుకుపోయింది. దీంతో వెంటనే డీఆర్ఎఫ్ బలగాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. ప్రమాద సమయంలో ఇంట్లో ఎనిమిది మంది ఉండగా ఇప్పటి వరకూ రెండేళ్ల చిన్నారితో సహా ఐదుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కిష్త్వార్‌లోని సుర్ను ప్రాంతంలో కురిసిన మేఘ విస్ఫోటనం వల్ల ఇళ్లు, వ్యవసాయ భూములు దెబ్బతిన్నాయి. రాజౌరిలో కురిసిన భారీ వర్షాల కారణంగా ధర్హల్ నది కూడా పొంగిపొర్లింది. సుమారు 200 నుంచి 250 వాహనాలు కొట్టుకుపోయాయి.కొండవాగులు, నదులు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో రాజౌరిలోని కొత్త బస్టాండ్ సహా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ వరదల ధాటికి పదుల సంఖ్యలో వాహనాలు కొట్టుకుపోయాయి. ముఖ్యంగా దర్హాలి, ఖండ్లీ, సుక్హో, జమోలా నదులు ప్రమాదకర స్థాయికి చేరువలో ప్రవహిస్తున్నాయి. దర్హాలి నది గట్టు తెంచుకోవడంతో బేలా కాలనీలోకి నీరు భారీగా చేరింది. అబ్దుల్లా బ్రిడ్జ్ సమీపంలోని మురికివాడలో వరద నీరు చేరడంతో 50కి పైగా కుటుంబాలు నివాసాలను వదిలి వెళ్లాల్సి వచ్చింది. తారిక్ బ్రిడ్జ్ సమీపంలో నివసించే వారిని కూడా పోలీసులు అప్రమత్తం చేసి ఖాళీ చేయించారు. శనివారం ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడటంతో కేదార్‌నాథ్ యాత్ర మార్గంలో గుర్రపు, కంచర గాడిదల సేవలను నిలిపివేశారు, దీంతో కైలాష్-మానసరోవర్ యాత్రికుల బృందం కూడా చిక్కుకుపోయింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. జూలై 23 వరకు జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. స్థానిక ఎమ్మెల్యే ఇఫ్తికార్ అహ్మద్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, బాధితులకు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రైతులకు నీళ్లు ఇచ్చేదాకా.. వదిలిపెట్టం: హరీశ్ రావు



సిద్దిపేట, జులై 19: కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్ద మోటార్లు ఆన్ చేసి.. రైతన్నకు సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. గోదావరి జలాలు వచ్చినవి వచ్చినట్లు కిందకి వదులుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్ధిపేటలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రతి చుక్కని పట్టిసీమ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒడిసి పడుతుందని గుర్తు చేశారు. రైతులకు నీళ్లు ఇవ్వమంటే బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను తిడుతున్నారని కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు. కేసీఆర్‌ను తిడితే నీళ్లు రావని.. మోటార్లు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోని నేతలకు హరీశ్ రావు చురకలంటించారు. రాజకీయం కోసం లక్షలాది మంది రైతుల ఉసురు పోసుకోవద్దంటూ ప్రభుత్వానికి హితవు పలికారు. నీళ్లు లేకుంటే విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏర్పడే తీవ్ర పరిణామాలకు నీదే బాధ్యత అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన హెచ్చరించారు. రాజకీయాల కోసం రాష్ట్ర భవిష్యత్తును పణంగా పెడుతున్నారంటూ సీఎం రేవంత్‌పై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. భద్రాచలం కొట్టుకుపోతుందంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమని అన్నారు. నీళ్లు ఇవ్వడం ఇష్టం లేక ఆయన అలా మాట్లాడుతున్నారని చెప్పారు. వేషాలకు పోవద్దంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. అన్ని రిజర్వాయర్లు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 60 శాతం తెలంగాణకు సాగు నీరు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. రైతులకు నీళు ఇచ్చే దాక ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు.

## గాంధీభవన్‌కు రావొద్దు..
## నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

మొదటి పేజి తరువాయి



సోమవారం నుంచి 10 మంది ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటూనే ఎంపీలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో సమీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. బాధ్యతలు నిర్వర్తించని ఎంపీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 489 ఎస్ఐఆర్ సమావేశాలు నిర్వహించినట్లు సీఎం తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది నాయకులు హైదరాబాద్‌కే పరిమితమై పని చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 3 వరకు గాంధీభవన్‌కు ఎవరూ రావొద్దని సీఎం స్పష్టం చేశారు. ఛైర్మన్ పదవులు, పార్టీ పోస్టుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగేవారికి నియామకాలు ఉండవని తేల్చిచెప్పారు. జులై 30న మరోసారి సమగ్ర సమీక్ష నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు పరిశీలిస్తామని వెల్లడించారు. బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) నివేదికలపై మాత్రమే ఆధారపడొద్దని సీఎం సూచించారు. పార్టీ తరఫున పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) నివేదికలను కూడా తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. పార్టీ బీఎల్ఏలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని, క్షేత్రస్థాయిలో వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రానున్న పది రోజులు నాయకులంతా నియోజకవర్గాల్లోనే పర్యటించాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. గాంధీభవన్ బృందం బీఎల్ఏ, బీఎల్ఓ నివేదికలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యుత్తమంగా పనిచేసిన 100 మంది బీఎల్ఏలకు రాహుల్ గాంధీని కలిసే అవకాశం కల్పించడంతో పాటు ఆయనతో ఫొటో దిగే అవకాశం కూడా ఇస్తామని ప్రకటించారు.

## రాజకీయాలపై కార్టూన్లు చూపే ప్రభావం ఎంతో గొప్పది.
## కార్టూనిస్ట్ శేఖర్ స్మారక అవార్డులు కళాకారులకు స్ఫూర్తి.. : కేటీఆర్

మొదటి పేజి తరువాయి

కార్టూన్ విభాగంలో కార్టూనిస్ట్ ఎం. నారు, ఆర్టిస్టు విభాగంలో చిత్రకారుడు కూరెళ్ల శ్రీనివాస్ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా కార్టూనిస్టుల పాత్రపై మాట్లాడిన కేటీఆర్.. 'ఒక చిత్రం వెయ్యి పదాలతో సమానం' అనే సూక్తిని ప్రస్తావిస్తూ, సమాజం, రాజకీయాలపై కార్టూన్లు చూపే ప్రభావం ఎంతో గొప్పదని అన్నారు. భారతదేశంలో ఆర్.కే. లక్ష్మణ్ వంటి మహోన్నత కార్టూనిస్టులు చూపిన మార్గం చిరస్మరణీయమని, అంతర్జాతీయంగా బిల్ వాటర్సన్ సృష్టించిన క్యాల్విన్ అండ్ హాబ్స్ తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. తెలుగులో ఈనాడు శ్రీధర్, సాక్షి శంకర్ వంటి కార్టూనిస్టుల ప్రతిభను ప్రశంసించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహాత్మా గాంధీ విలువలు, ఆయన చూపిన సిద్ధాంతాల అవసరం దేశానికి మరింత పెరిగిందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. మత విశ్వాసాలు ప్రతి వ్యక్తికి వ్యక్తిగతమైనవేనని, పరస్పర గౌరవంతో ముందుకు సాగడం సమాజానికి అవసరమని పేర్కొన్నారు. జీవితంలో గెలుపు, ఓటములు సహజమని, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలకు మేలు చేయడమే ప్రజాప్రతినిధుల కర్తవ్యమని కేటీఆర్ అన్నారు. కళను ప్రోత్సహించేందుకు ఇలాంటి అవార్డులు తప్పనిసరి అని పేర్కొంటూ, ప్రతిభావంతులైన యువ కళాకారులను గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని చెప్పారు.




ఆయన స్మారకార్థం అవార్డులను అందించడం అభినందనీయం..

శేఖర్ కుటుంబ సభ్యులు, మిత్రులు గత ఆరేళ్లుగా ఆయన స్మారకార్థం అవార్డులను అందించడం అభినందనీయమని కేటీఆర్ పేర్కొన్నారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు కార్టూనిస్టుగా శేఖర్ విశిష్ట సేవలు అందించారని, సమకాలీన అంశాలపై ఆయన వేసిన కార్టూన్లు ప్రత్యేక గుర్తింపు పొందాయని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన గీసిన కార్టూన్లు ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించాయని, ఆయన ప్రస్థానం నేటి తరం కార్టూనిస్టులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. శేఖర్‌ను వ్యక్తిగతంగా కలిసే అవకాశం రాకపోయినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లోనూ తెలంగాణ బిల్లు ఆమోదమైన రోజున గన్‌పార్క్‌కు వెళ్లి తెలంగాణ సాధనను చూసి ఆనందించిన సంఘటన తనను ఎంతో కదిలించిందని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. జూన్ 2, 2014కు ముందే ఆయన మరణించడం దురదృష్టకరమన్నారు. వచ్చే ఏడాది నుంచి శేఖర్ మెమోరియల్ అవార్డులను మరింత ఘనంగా నిర్వహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్‌కు బదులుగా రవీంద్రభారతిలో మరింత వైభవంగా కార్యక్రమం నిర్వహించేలా అవసరమైన అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. కళాకారులు, రచయితలు సమాజానికి అందిస్తున్న సేవలను ఎల్లప్పుడూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ఎస్పీ, బీఎస్పీలతో పొత్తుకు సిద్ధం

మొదటి పేజి తరువాయి

ఇందుకోసం అఖిలేష్ యాదవ్ నాయకత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) లేదా మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)తో పొత్తు పెట్టుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆలిండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. 'ఇండియా టీవీ'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, బీజేపీని ఓడించాలనే లక్ష్యం ఉన్న వారితో పొత్తు చర్చలకు తాము సిద్ధమని తెలిపారు. యూపీ ఎన్నికల్లో ఏఐఎంఐఎం పోటీ చేయడంపై విపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. 'మేము ఎన్నికల్లో పోటీ చేస్తే సమస్య ఏంటి? బిహార్ ఎన్నికల్లో కూడా మేము పొత్తు కోసం ప్రయత్నించి, కేవలం ఆరు సీట్లు మాత్రమే అడిగాం. కానీ వారు సిద్ధపడలేదు. యూపీలో కూడా బీజేపీని ఓడించాలంటే, కలిసి పనిచేయాలి. సీట్ల పంపకాలపై చర్చలకు మేము సిద్ధం' అని ఆయన పేర్కొన్నారు. బీఎస్పీ, చంద్రశేఖర్ ఆజాద్ నేతృత్వంలోని ఆజాద్ సమాజ్ పార్టీతో (ఏఎస్పీ) పొత్తులపై వస్తున్న ఊహాగానాలను ఒవైసీ కొట్టిపారేశారు. అయితే బీజేపీని ఓడించేందుకు కట్టుబడి ఉన్న ఎవరితోనైనా కలిసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ముస్లింలు విద్యను అభ్యసించకూడదని బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావిస్తున్నాయని ఒవైసీ విమర్శించారు. అజాం ఖాన్‌కు చెందిన జౌహర్ యూనివర్సిటీపై బుల్డోజర్ చర్యలను ప్రస్తావిస్తూ, ముస్లింలకు విద్యను అందించడం 'వికసిత్ భారత్' కల సాకారానికి తోడ్పడుతుందని అన్నారు. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) ద్వారా ముస్లింలను లక్ష్యంగా చేసుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ, 15 ఏళ్ల అధికారంలో ఉన్న పార్టీ నుంచి నేతలు ఎందుకు వెళ్తున్నారో మమతను ప్రశ్నించాలని అన్నారు.

## రామమందిరం విరాళాల కేసు..
## మోదీకి రాహుల్, ఖర్గే లేఖ

ఢిల్లీ,: అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణలు రాజకీయంగా మరోసారి దుమారం రేపుతున్నాయి. ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంయుక్తంగా లేఖ రాశారు. భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి కానుకల వినియోగంపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌లో రూ.వేల కోట్ల విరాళాల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయని లేఖలో పేర్కొన్నారు. భక్తులు విశ్వాసంతో సమర్పించిన కానుకలపై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు. ఈ ఘటన వల్ల లక్షలాది మంది భక్తులు మోసపోయిన భావనలో ఉన్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ట్రస్ట్ ఏర్పాటును పార్లమెంట్‌లో ప్రధానమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ట్రస్ట్ సభ్యుల నియామకాలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరిగాయని పేర్కొన్నారు. ట్రస్ట్‌లోని పలువురు సభ్యులకు ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌తో సంబంధాలు ఉన్నాయని లేఖలో ఆరోపించారు. మాజీ ప్రధాన కార్యదర్శి కూడా ప్రధానమంత్రికి సన్నిహితుడేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మౌనం సరికాదని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలపై పూర్తిస్థాయి స్వతంత్ర విచారణకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. నగదు, బంగారం, వెండి సహా భక్తులు సమర్పించిన అన్ని కానుకల లెక్కలు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. పదవులు, పలుకుబడి చూడకుండా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. విరాళాల లెక్కల్లో అక్రమాలు జరిగి సుమారు రూ.7 కోట్ల విలువైన నగదు, నగలు దారి మళ్లినట్లు సమాచారమొచ్చిన తర్వాత ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ట్రస్ట్ ఖాతాల పరిశీలనతో పాటు నగదు లెక్కింపు కేంద్రాల పనితీరును కూడా ఆ బృందం పరిశీలిస్తోంది. ఈ కేసు పురోగతిపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు కూడా కోరింది. ఇప్పటివరకు ఆలయ సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు, ట్రస్ట్‌కు అనుబంధంగా పనిచేసే వ్యక్తులు కలిపి ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. నగదు లెక్కింపు సమయంలో భద్రతా లోపాలు, అనధికార ప్రవేశం జరిగినట్లు దర్యాప్తులో గుర్తించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నగదు లెక్కింపు కేంద్రాల్లో బయోమెట్రిక్ నమోదు, తప్పనిసరి తనిఖీలు, పోలీసు పర్యవేక్షణ వంటి అదనపు భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు.

## టోక్యోలో సింధు తుపాన్..
## చరిత్ర సృష్టించిన భారత స్టార్ షట్లర్

మొదటి పేజి తరువాయి

టోక్యో మెట్రోపాలిటన్ జిమ్నేషియంలో ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో సింధు 21-17, 21-17తో అకానే యమగుచిపై ఆధిపత్యం చాటింది. తొలి గేమ్‌లో ఇద్దరూ హోరాహోరీగా తలపడినా.. 17-17 సమయానికి సింధు తన అనుభవాన్ని చూపించింది. వరుసగా నాలుగు పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను తన ఖాతాలో వేసుకుంది. అదే మ్యాచ్‌కు కీలక మలుపుగా మారింది. రెండో గేమ్‌లో సింధు మరింత దూకుడుగా ఆడింది. ఆరంభంలోనే ఆధిక్యం సాధించి యమగుచిపై ఒత్తిడి పెంచింది. మధ్యలో జపాన్ స్టార్ పుంజుకుని స్కోరు 18-17కు తీసుకొచ్చినా.. కీలక సమయంలో సింధు ఏమాత్రం తడబడలేదు. వరుస పాయింట్లతో మ్యాచ్‌ను ముగించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. స్వదేశీ అభిమానుల హర్షధ్వానాల మధ్య యమగుచిని నిలువరించడం సింధు విజయానికి మరింత ప్రత్యేకత తీసుకొచ్చింది. ఈ టైటిల్‌తో సింధు రెండేళ్ల తర్వాత బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో మళ్లీ ఛాంపియన్‌గా నిలిచింది. గతంలో 2024 డిసెంబరులో సయ్యద్ మోదీ టోర్నీ గెలిచిన తర్వాత ఆమెకు ఇదే తొలి వరల్డ్ టూర్ టైటిల్. అంతేకాదు.. సూపర్-750 లేదా అంతకంటే ఉన్నత స్థాయి టోర్నీల్లో ఏడేళ్ల తర్వాత మళ్లీ విజేతగా నిలిచి తన పునరాగమనాన్ని ఘనంగా చాటింది. ఈ టైటిల్ సాధించే క్రమంలో సింధు అత్యున్నత స్థాయి ఆటను ప్రదర్శించింది. ప్రీక్వార్టర్స్‌లో ప్రపంచ ఐదో ర్యాంకర్ హాన్ యూయేను ఓడించింది. ఆ తర్వాత టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత చెన్ యూఫైపై అద్భుత విజయం సాధించింది. ఫైనల్లో యమగుచిని మట్టికరిపించి జపాన్ ఓపెన్ ట్రోఫీని ముద్దాడింది. ఒకప్పుడు ప్రపంచ బ్యాడ్మింటన్‌ను శాసించిన సింధు మళ్లీ తన పాత లయను అందుకుంటోందనే సంకేతాలను ఈ టోర్నీ స్పష్టంగా చూపించింది.

## పీవీ సింధు విజయం..
### భారత క్రీడా చరిత్రలో మరో మైలురాయి: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

భారతీయ ఛాంపియన్‌కు ఉండాల్సిన పట్టుదల, దృఢ సంకల్పం, అకుంఠిత స్ఫూర్తికి నిజమైన నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పోస్టు పెట్టారు. మరింత బలంగా ఎదుగుతూ, సవాళ్లను అధిగమిస్తూ, తిరిగి అగ్రస్థానాన్ని సింధు కైవసం చేసుకోవడం ఈ విజయాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపిందని పవన్ కల్యాణ్ అభివర్ణించారు. జపాన్‌లో ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్‌ను గెలిచిన తొలి భారతీయురాలిగా నిలిచారని తెలిపారు. సింధు మరోసారి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. సింధు ప్రయాణం లక్షలాది మంది యువ క్రీడాకారులకు పెద్ద కలలు కనడానికి, కష్టపడటానికి, ఎప్పటికీ వదులుకోకుండా ఉండటానికి స్ఫూర్తినిస్తుందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వేదికపై భారత త్రివర్ణ పతాకానికి కీర్తిని తెస్తూ సింధు ముందుకు సాగే క్రమంలో, ఈ అద్భుతమైన విజయం మరెన్నో చరిత్రాత్మక విజయాలకు నాంది పలకాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. దేశమంతా సింధుతో కలిసి ఈ విజయాన్ని జరుపుకుంటోందని తెలిపారు. భవిష్యత్తు ప్రయాణంలో సింధు నిరంతర విజయాలు సాధించాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

## రామాయపట్నం పోర్టుపై జగన్ ట్వీట్...
## కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి, 2024 జూన్ నాటికి నిర్మాణ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించామని తెలిపారు. ఇంత కష్టపడి ఒక రూపు తీసుకొచ్చిన పోర్టును ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

పోర్టుతో ముడిపడిన భారీ ప్రాజెక్టులు

రామాయపట్నం పోర్టు వల్ల రాష్ట్రానికి అపారమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరనున్నాయని జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పూర్తిగా రామాయపట్నం పోర్టుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ముడి చమురు దిగుమతికి ఈ పోర్టు కీలకం కానుందన్నారు. అలాగే, ఇండోసోల్ సోలార్ సంస్థ ఏర్పాటు చేయనున్న గిగా స్కేల్ తయారీ ప్లాంటుకు కూడా ఈ పోర్టే ఆధారం అని తెలిపారు. ముడిసరుకుల దిగుమతికి, తయారైన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతికి ఈ డీప్ వాటర్ పోర్టు అత్యంత అవసరమని పేర్కొన్నారు. వీటితో పాటు, వైఎస్సార్ కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి ఇనుము, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోవడానికి రామాయపట్నం పోర్టులో ఆ సంస్థ రెండు బెర్తులను అభివృద్ధి చేస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రానికి పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తాయని జగన్ వివరించారు.

రూ.3,500 కోట్ల నష్టానికి అమ్మకం

ఇన్ని ఆర్థిక ప్రయోజనాలున్న రామాయపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ఓ భారీ స్కామ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ పోర్టును, కేవలం రూ.1,500 కోట్ల ముందస్తు చెల్లింపులకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆయన విమర్శించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుందని, మిగిలిన రూ.3,500 కోట్లకు పైగా అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించడమే ఈ కుట్ర వెనుక ఉన్న అసలు లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

## రాజకీయ జిల్లాలో వైసీపీ వీక్ అవుతోందా ?

మొదటి పేజి తరువాయి

తన కుమారుడు రాజకీయ భవిష్యత్తు కోసం ఆయన వైసీపీ కంటే టీడీపీ బెటర్ అని ఈ వైపునకు వచ్చేశారు అని చెబుతారు. ఇక వైసీపీలో ఉన్న నాయకులు చూస్తే వారంతా సైలెంట్ మోడ్ లో ఉంటున్నారు. 2019 నుంచి 2024 దాకా అనకాపల్లి ఎంపీగా పనిచేసిన భీశెట్టి సత్యవతి పార్టీ యాక్టివిటీస్ లో పెద్దగా కనిపించడంలేదు. ఆమెకు పార్టీలో పదవులు వైసీపీ అధినాయకత్వం ఇచ్చినా కూడా ఎందుకో చురుకుగా వ్యవహరించడంలేదు అని అంటున్నారు. అలాగే 2024 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన బూడి ముత్యాలనాయుడు కూడా గతంలో మాదిరిగా ఇపుడు యాక్టివ్ గా లేరు. ఆయన మాడుగుల నియోజకవర్గానికే పరిమితం అయిపోయారు. అక్కడ కూడా ఆయన జోరు నెమ్మదించింది అని అంటున్నారు. పాయకరావు పేట నుంచి రాజ్యసభ సభ్యుడిగా గొల్ల బాబూరావు ఉన్నా ఆయన కూడా పెద్దగా దూకుడు చేయడం లేదని అంటున్నారు. దాంతో అనకాపల్లి జిల్లా కేంద్రంగా వైసీపీ రాజకీయం అంతా పూర్వ పక్షంగా సాగుతోంది అన్న విమర్శలు ఉన్నాయని చెబుతున్నారు.

## 'ఏపీలో రైతాంగ సమస్యలను పార్లమెంట్‌లో చర్చించాలి'

ఢిల్లీ: పార్లమెంటు భవనంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో వైఎస్సార్‌సీపీ తరపున ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతాంగ సమస్యలను పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్ చేశారు. ఏపీలో రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారన్న వైవీ.. ఆక్వా, మామిడి, పొగాకు, మొక్కజొన్న రైతులు కష్టాల్లో ఉన్నారని.. పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం దీనిపైన చర్చకు ఆస్కారం కల్పించాలని కోరారు. "ఫీడ్ మాఫియా వల్ల ఆక్వా కల్చర్ రైతులకు ఫీడ్ ధరలు పెరిగిపోయాయి. ప్రభుత్వ ఆస్తులను పెద్ద ఎత్తున ప్రైవేట్‌కు కట్టబెడుతున్నారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికే అమ్మేస్తున్నారు. వైఎస్ జగన్ సృష్టించిన ఆస్తులను చంద్రబాబు ప్రైవేట్‌కు అమ్ముతున్నారు. మెగా డీఎస్సీలో అవకతవకలు జరిగాయి. పట్టణంలో నిరుద్యోగం పెరిగిపోతుంది. రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి. దళితులపైన దాడులు, పోలీసులకు వేధింపులు పెరుగుతున్నాయి. లాకప్ డెత్‌లు పెరిగిపోతున్నాయి" అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. "పోలవరం సకాలంలో పూర్తి చేయాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపివేయాలి. ఈ అంశాలపై చర్చలు జరగాలని అఖిలపక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము. డీలిమిటేషన్ బిల్లు చూసిన తర్వాత పార్లమెంట్ పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్రంలో పెరిగిపోతున్న అప్పులు ఎక్కడ ఖర్చు పెడుతున్నారో ప్రజలకు చెప్పాలి. అమరావతితో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతుంది. అమరావతిలో జరుగుతున్న దోపిడీకి మేము వ్యతిరేకం. రైతుల పక్షాన పోరాటం చేస్తాం. అమరావతిలో ఒకే చోట పెట్టుబడులు పెట్టి దోపిడీ చేస్తున్నారు. అందుకే వైఎస్ జగన్ మావిగన్ ప్రతిపాదన చేశారు. సీఆర్‌డీఏ పరిధిలోకి మావిగన్ వస్తుంది" అని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు.

ఏపీలో డీఎస్సీ కుంభకోణం: మిథున్ రెడ్డి

వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్షనేత మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. "మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తున్నాం. డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణానికి అన్యాయం ఏమి జరగదని కేంద్రం చెబుతోంది. ఏపీలో డీఎస్సీ కుంభకోణం జరిగింది. దీనిపై పార్లమెంటులో లేవనెత్తుతాం. రాష్ట్రంలో లాకప్ డెత్ కేసులు పెరిగిపోతున్నాయి. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు, అరెస్టులు చేస్తున్నారు. రాష్ట్రంలో రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉంది" అని తెలిపారు.

## చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి..
## తొలిసారిగా మాల్డోవా, నార్త్ మాసిడోనియాకు!




అమరావతి, : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారం రోజుల విదేశీ పర్యటనకు ఆదివారం బయల్దేరారు. తూర్పు ఐరోపాలోని మాల్డోవా, నార్త్ మాసిడోనియా, రొమేనియా దేశాల్లో ఆమె పర్యటించనున్నారు. భారత రాష్ట్రపతి మాల్డోవా, నార్త్ మాసిడోనియాలకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అలాగే, మూడు దశాబ్దాల తర్వాత భారత రాష్ట్రపతి రొమేనియాలో పర్యటించనున్నారు. జులై 19 నుంచి 25 వరకు సాగే ఈ పర్యటనలో భాగంగా మూడు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా చర్చలు జరుపుతారు. పర్యటన తొలి అంకంలో మాల్డోవా అధ్యక్షురాలు మైయా సాండు ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తారు. అనంతరం నార్త్ మాసిడోనియాకు వెళతారు. ఈ రెండు దేశాల్లోని అధ్యక్షులు, పార్లమెంట్ స్పీకర్లతో రాష్ట్రపతి ముర్ము సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ఫోరమ్‌లలో ప్రసంగించడంతో పాటు ప్రవాస భారతీయులతోనూ భేటీ అవుతారు. పర్యటన చివరి అంకంలో భాగంగా జులై 23 నుంచి 25 వరకు రొమేనియాలో పర్యటిస్తారు. ఈ పర్యటనతో ఆయా దేశాలతో భారత సంబంధాలకు కొత్త ఊపు వస్తుందని విదేశాంగ శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. పెట్టుబడి అవకాశాలను పరిశీలించేందుకు రాష్ట్రపతి వెంట ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధి బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటోంది.

## జిల్లా ప్రజలకు డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి వైద్య సేవలు అభినందనీయం




అనంత పురం జూలై 19 నేటి శుభోదయ :అనంతపురం ఉమ్మడి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పడి నప్పటి నుండి చాలామంది పురుష డాక్టర్లు ఉమ్మడి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారులుగా బాధ్యతలు చేపట్టనారు ,కానీ మహిళా డాక్టర్ లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భం జిల్లా వైద్య శాఖ చరిత్రలో ఎప్పుడూ లేదు ,మొట్ట మొదటిసారిగా అనంతపురము జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిగా తిరుపతి కి చెందిన తిరుపతి రుయా ఆసుపత్రిలో ఆర్ యం ఓ గా పనిచేస్తున్న డాక్టర్ ఈ.బి.దేవి ని రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 2023 న అనంతపురము జిల్లా డి.యం.ఎచ్ .ఓ.గా నియమించింది. బాధ్యతలు చేపట్టిన ఆమె మొదటి మహిళ డి యం ఎచ్ ఓ ,అన్న సంతోషంతో ఉత్సాహంగామహిళా సాధికారత గాను భావించి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అనుకూలంగా భర్త, కుమార్తె,కుమారుడు వివిధ ప్రాంతాలలో ఉద్యోగ రిత్యా ఉన్నప్పటికీ ఆమె అనంతపురము లో ఒక్కరే నివాసం వుంటూ తీరిక లేకుండా జిల్లా నలుమూలల ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ను ,పట్టణ ఆరోగ్య కేంద్రాలు ను , ఆరోగ్య ఉపకేంద్రాల సందర్శనాలు,తనిఖీలు నిర్వహించి అక్కడ పని చేస్తున్న వైద్యులకు,వైద్య సిబ్బంది కి ముఖ్యంగా ఆశ కార్యకర్తలకు తగు సూచనలు ,ఆదేశాలు చేసి పర్యవేక్షణ చేస్తూ వచ్చారు అలాగే రాష్ట్ర స్థాయి పై అధికారులు ,జిల్లా కలెక్టర్ ఎప్పటికీ అప్పుడు ఇచ్చే ఆదేశాలు ను జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న డాక్టర్స్ కు మరియు వైద్య సిబ్బందికి చేరవేస్తూ వారితో మెరుగైన వైద్య సేవలు అందించాలని పనిచేస్తూ వచ్చారు.ముఖ్యంగా మాత శిశు వైద్య సేవలు, గర్భిణి స్రీల వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, ఆసుపత్రిలో డెలివరీలు మెరుగు పరచడం, భ్రూణ హత్యలు నివారించడం,క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటింపచ్చేయడం,మొదలగు అంశాలు పై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగింది,అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్య శాఖ పత్యేక వైద్య సేవలు కార్యక్రమాలు, జాతీయ ఆరోగ్య దినోత్సవ అవగాహన కార్యక్రమాలు , గత సంవత్సరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "యోగాంధ్ర 2025 ""31 రోజు ల కార్యక్రమం కు కలెక్టర్ గారి అధ్యక్షతన జిల్లా నోడల్ అధికారిగా ఉంటూ 31 రోజులు జిల్లా నలుమూలల అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఆరోగ్యం కోసం ప్రజలతో మమేకమై యోగ కార్యక్రమం నిర్వహించి కలెక్టర్ గారితో ప్రశంసలు అందుకున్నారు, ప్రతి సంవత్సరం జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం , ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజు జిల్లా స్థాయి లో ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన, నిర్వహణ లో ప్రతిభను ప్రదర్శించడం ద్వారా అవార్డులు అందుకోవడం జరిగింది.అంతేకాక ప్రభుత్వ ఆదేశాలు మేరకు వైద్య శాఖలో సిబ్బంది నియామకం, ప్రమోషన్స్ , బదిలీలు వంటి అంశాలపై వివిధ వర్గాల నుంచి వత్తిడి లు వచ్చిన వాటన్నిటినీ అధిగమించి గత మూడు సంవత్సరాలుగా తన ఉద్యోగ బాధ్యతల ను మించి పనిచేస్తూ వస్తున్న క్రమంలో బదిలీలు జరగడం పట్ల వైద్య శాఖలో ఆమె అందించిన సేవలను సర్వత్రా ప్రశంసిస్తున్నారు జరుగుతోంది.ఏమైనా మొదటి మహిళా డి యం ఎచ్ ఓ గా అనంతపురము జిల్లా కు వచ్చి వైద్య సేవలు అందించి అంకిత భావం కలిగిన వ్యక్తి గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఆమె బదిలీ సందర్భంగా వైద్య సిబ్బంది పేర్కొన్నారు.

## ఇండియన్ ప్రీమియర్ కార్పొరేట్ లీగ్ దేశవ్యాప్తంగా జిల్లా ఫ్రాంచైజీ కార్యక్రమం ప్రారంభం




పటియాలా, నేటి శుభోదయ :::ఇండియన్ ట్వంటీ20 క్రికెట్ ఫెడరేషన్ (ఐటిసి ఎఫ్ ఇండియా) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇండియన్ ప్రీమియర్ కార్పొరేట్ లీగ్ (ఐపిసి ఎల్) దేశవ్యాప్తంగా 300 జిల్లా ఫ్రాంచైజీల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తూ తన ప్రతిష్టాత్మక డిస్ట్రిక్ట్ ఫ్రాంచైజీ ప్రోగ్రాం ను అధికారికంగా ప్రారంభించింది."ఒక దేశం, ఒక లీగ్, ఒక కల" అనే దూరదృష్టితో, స్థానిక పారిశ్రామికవేత్తలు, క్రీడా అకాడమీలు, విద్యాసంస్థలు, కంపెనీలు, క్రికెట్ అభిమానులకు అధికారిక జిల్లా క్రికెట్ ఫ్రాంచైజీలను సొంతంగా నిర్వహించే అవకాశాన్ని కల్పిస్తూ, భారతదేశంలో అతిపెద్ద కార్పొరేట్, గ్రాస్‌రూట్ క్రికెట్ వ్యవస్థను నిర్మించడమే ఐపిసి ఎల్ లక్ష్యం. ఐటిసి ఎఫ్ఇండియా వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అండ్ ఐపిసి ఎల్ ప్రధాన సలహాదారు పీయూష్ రాణా మాట్లాడుతూ ఈ కార్యక్రమం జిల్లా స్థాయిలో ప్రతిభను గుర్తించడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, క్రీడా పారిశ్రామికతను ప్రోత్సహించడం, స్థిరమైన క్రికెట్ వ్యాపార నమూనాను అభివృద్ధి చేయడం కోసం రూపొందించబడిందని తెలిపారు.- జిల్లా ఫ్రాంచైజీ ప్రోగ్రామ్ ముఖ్య ప్రయోజనాలుప్రత్యేక జిల్లా ఫ్రాంచైజీ హక్కులు,అధికారిక జట్టు యాజమాన్యం,బ్రాండింగ్ అండ్ మార్కెటింగ్ హక్కులు, టాలెంట్ హంట్ అండ్ క్రికెట్ ట్రయల్ కార్యక్రమాలు, కార్పొరేట్ క్రికెట్ ఈవెంట్లు,స్పాన్సర్‌షిప్ అండ్ ఆదాయ అవకాశాలు. సాంకేతిక, నిర్వహణ అండ్ ప్రచార సహాయం, జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొనే అవకాశం. ఐపిసి ఎల్ఇప్పటికే అనేక విజయవంతమైన లీగ్ సీజన్లను నిర్వహించింది. 2001 నుండి భారతదేశంలో ట్వంటీ20 క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ కొత్త విస్తరణ గ్రామీణ మరియు జిల్లా స్థాయి క్రికెట్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, యువ క్రికెటర్లకు జాతీయ స్థాయికి చేరుకునే సుస్పష్టమైన మార్గాన్ని అందిస్తుంది.ఆసక్తి గల వ్యక్తులు, కంపెనీలు, ట్రస్టులు, విద్యాసంస్థలు, క్రీడా అకాడమీలు మరియు క్రికెట్ సంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫ్రాంచైజీలు "ఒక జిల్లా, ఒక ఫ్రాంచైజీ, ఒక జట్టు, ఒక కల" సూత్రం ప్రకారం కేటాయించబడతాయి.- దరఖాస్తులు ప్రారంభమయ్యాయిఫ్రాంచైజీ వివరాల కోసం, మొబైల్: o91 98888 05330జారీ చేసిన వారు:ఇండియన్ ప్రీమియర్ కార్పొరేట్ లీగ్ (ఐపిసి ఎల్) ఇండియన్ ట్వంటీ20 క్రికెట్ ఫెడరేషన్ (ఐటిసి ఎఫ్ ఇండియా ) ఆధ్వర్యంలో"ఒక జట్టును సొంతం చేసుకోండి. ఒక వారసత్వాన్ని నిర్మించండి. భావి తరాలకు స్ఫూర్తిగా నిలవండి."

## పదవి ఉన్నా లేకున్నా, పాలేరు గుండెల్లో ఆయనే లీడర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: పదవులు రావచ్చు, పోవచ్చు.కానీ జనాల గుండెల్లో సంపాదించుకున్న స్థానం ఎప్పటికీ చెరిగిపోదు. మాట ఇస్తే వెనకడుగు వేయడు, జనం ఆపదలో ఉంటే చూస్తూ ఊరుకోడు. ఫోన్ చేస్తే సామాన్య కార్యకర్త పేరు గుర్తుంచుకొని లిఫ్ట్ చేస్తాడు. పాలేరు ప్రజలు ఎవరు చేసిన ఫోన్ ఎత్తి సామాన్య మనిషిలాగ అప్పుడు ఇప్పుడు మాట్లాడుతూనే ఉన్నారు రైతుకు అండగా, పేదవాడికి నీడగా నిలిచిన మనసున్న నాయకుడే కందాళ ఉపేందర్ రెడ్డి. రైతు బిడ్డల కోసం, సొంత డబ్బుతో రైతు వేదికను ఏర్పాటు చేశారు. పేద విద్యార్థుల కోసం, లక్షల్లో ఫీజు సాయం చేశారు. అనారోగ్యంతో ఉన్నోడి కోసం, సొంత ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించారు. "అడిగింది లేదనడు, లేదంది ఉండనడు"ఇది స్లోగన్ కాదు. ఆయన నైజం. కష్టమొస్తే "నేనున్నానంటూ" ముందుండే మన పాలేరు ధీరుడు. పాలేరు మాజీ శాసనసభ్యులు "కందాళ ఉపేందర్ రెడ్డి. ప్రజా సేవలోనే ఆయన మార్గం, చనిపోయిన ప్రతి కుటుంబానికి రూ 10,000 ల ఆర్థిక సహాయం అందించి ఓదార్చే మంచి మనసున్న నాయకుడు. పదవిలో ఉన్నా లేకున్నా, పాలేరు గుండె చప్పుడు కందాళ ఉపేందర్ రెడ్డి అని చెప్పక తప్పదు మరి.

## పంటల బీమా రైతుకు లేదు ధీమా

### --- ఉచిత పంటల బీమా అమలు చేయాలి



ఏలూరు, నేటి శుభోదయ ::: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతుకు ధీమా కల్పించలేకపోతున్నదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం ఏలూరులోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకుల సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు.జిల్లాలోని రైతాంగ సమస్యలు చర్చించారు.ఈ సమావేశంలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవకపోవడంతో సాగు ఆలస్యం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పంటల బీమా ప్రీమియం గడువు ఈనెలాఖరు వరకు మాత్రమే ఉందని, పంటలు సాగు ముందు సాగకపోవడంతో రైతులు ప్రీమియం చెల్లించే పరిస్థితి లేదన్నారు.గత రాష్ట్ర ప్రభుత్వం వలె ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా,గోదావరి డెల్టాల శివారు భూములకు పట్టిసీమ ఎత్తిపోతల పథకం నీరు మళ్లించి సాగునీరు అందించాలని కోరారు. పంటలు ఎండిపోకుండా కాపాడాలన్నారు. ఆయిల్ పామ్,కోకో,ఇతర ఉద్యాన పంటల రైతులు ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు కోన శ్రీనివాసరావు, బొడ్డు రాంబాబు, వీరవల్లి భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా ప్రాజెక్ట్ పరిరక్షణకు పోరుబాట చోళసముద్రం వద్ద హంద్రీనీవా కాలువ పరిశీలన



అనంతపురం బ్యూరో జూలై 19 నేటి శుభోదయ :హంద్రీనీవా ప్రాజెక్టు పరిరక్షణ కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టింది. గ్రేటర్ రాయలసీమ సాగునీటి హక్కుల కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్న పార్టీ నిర్ణయం మేరకు ఆదివారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం చోళసముద్రం సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువను వైసీపీ నేతలు పరిశీలించారు. రెండు కిలోమీటర్ల మేర రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ అనంతపురం జిల్లా కో ఆర్డినేటర్ నార్పల సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపీ రంగయ్య, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులు పాదయాత్రగా వెళ్లి కాలువ లైనింగ్ పనులు పరిశీలించారు.అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ : వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి వల్లే హంద్రీనీవా ప్రాజెక్టు సాధ్యమైంది. రాయలసీమ లోని కరువు ప్రాంతాలకు కృష్ణా జలాలు తరలించాలన్న ఉద్దేశంతో వైఎస్సార్ హంద్రీనీవా పనులు శరవేగంగా చేపట్టారు.హంద్రీనీవా ప్రాజెక్టును 40 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు కుదించిన దుర్మార్గుడు చంద్రబాబు..వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు పెంచేందుకు చర్యలు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టెండర్లు రద్దు చేసి మళ్లీ 3850 క్యూసెక్కులకే హంద్రీనీవాను పరిమితం చేశారు. ఇది దుర్మార్గం. రెండేళ్లలో మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. నిజంగా పనులు సక్రమంగా జరిగుంటే అనంతపురం జిల్లాకు 80 టీఎంసీల నీరు వచ్చేది. ఆ మేరకు నీళ్లు ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలి.వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక హంద్రీనీవాను 11500 క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరిస్తాం. కాటసాని రాంభూపాల్ రెడ్డి కామెంట్స్ :లి ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ద్రోహి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారీ సీమకు అన్యాయమే జరుగుతోంది వైఎస్సార్ పోతిరెడ్డిపాడును 88 వేల క్యూసెక్కుల స్థాయికి పెంచితే చంద్రబాబు అడ్డుపడ్డారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 80 శాతం పూర్తి చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఎన్జీటీకి వెళ్లి అడ్డుపడిన దుర్మార్గుడు చంద్రబాబు చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఆపేయించానని స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటిదాకా ఎందుకు ఖండించలేదు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం పోరాటం ఉధృతం చేస్తాం ఎస్వీ మోహన్ రెడ్డి కామెంట్స్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ కు తీవ్ర అన్యాయం చేశారు ఓటుకు నోటు కేసుకు భయపడి రాజధాని హైదరాబాద్‌ను వదిలేశారు తెలంగాణ అక్రమ ప్రాజెక్టులపై చంద్రబాబు నోరు మెదపడం లేదు.రాయలసీమకు ఇన్సూరెన్స్ లాంటిదే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెబితే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను చంద్రబాబు ఎందుకు నిలిపేశారుహంద్రీనీవా ప్రాజెక్టు పనులను నాసిరకం చేసి వందల కోట్ల అవినీతికి పాల్పడ్డారు దోచుకోవడం.. దాచుకోవడమే చంద్రబాబు సిద్ధాంతమా

శైలజానాథ్ కామెంట్స్ :హంద్రీనీవా ప్రాజెక్టు లైనింగ్ పనుల్లో వందల కోట్ల రూపాయల దోపిడీ జరిగింది. ఈ అవినీతి పై సమగ్ర విచారణ జరపాలి హంద్రీనీవా ప్రాజెక్టు కాలువల విస్తరణ, లైనింగ్ పనులు జరిగి ఉంటే సమృద్ధిగా కృష్ణా జలాలు ఎందుకు రావు

విశ్వేశ్వరరెడ్డి కామెంట్స్ :కరవు ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టు చేపట్టారు.హంద్రీనీవా నిర్వీర్యం చేసేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. 3 వేల కోట్ల తో చేపట్టిన హంద్రీనీవా లైనింగ్ పనులు నాసిరకంగా జరిగాయి. హంద్రీనీవా కాలువల విస్తరణ పనులు తూతూమంత్రంగా సాగాయి. హంద్రీనీవా అడ్డుపెట్టుకుని టీడీపీ కూటమి నేతలు భారీ దోపిడీ చేశారు.టీడీపీ ప్రభుత్వం నిజంగా పనులు చేసుంటే హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీరెందుకు రాలేదు నార్పల సత్యనారాయణరెడ్డి కామెంట్స్ :లి జిల్లాకు గతంలో తుంగభద్ర జలాలు కీలకంగా ఉండేది. వైఎస్ఆర్ సీఎం అయ్యాక హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు వచ్చాయి. గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తుంది. రానున్న రోజుల్లో రాయలసీమ వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల కోసం ఉద్యమిస్తాం.

## పరిశ్రమల రాకతో స్థానికంగానే ఉద్యోగాలు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**సీఎం చంద్రబాబు కృషితో విస్తృతంగా పరిశ్రమల ఏర్పాటు**

**విద్య పూర్తికాగానే నివాసమున్నచోటే ఉపాధి**



పరిశ్రమల రాకతో నిరుద్యోగ యువత వలసలకు బ్రేక్‌లి

నీరా యూనిట్ల ఏర్పాటుతో వ్యాపారులుగా గీత కార్మికులుఈడిగల ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం

హిందూపురం నందమూరి అడ్డావిద్యతోనే అందలం :

మంత్రి సవితఈడిగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ

అనంత పురం బ్యూరో జూలై 19 నేటి శుభోదయ: ఉన్నత విద్య పూర్తి కాగానే స్థానికంగానే ఉద్యోగాలు లభించేలా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ బిడ్డలు ఉన్నత స్థానాల్లో ఉండాలన్న సంకల్పంతో సివిల్ సర్వీసెస్, డీఎస్సీ వంటి పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ అందజేస్తున్నామన్నారు. ఈడిగలు, గౌడలను అన్నిరంగాల్లో రాణించేలా సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నీరా యూనిట్లు స్థాపించనున్నారని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో ఆదివారం ఈడిగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. గీత కార్మికుల సంక్షేమానికి ఆది నుంచి సీఎం చంద్రబాబునాయుడు ప్రాధాన్యమిస్తూ వస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. మద్యం దుకాణాల లైసెన్స్ ఫీజులో 50 శాతం మేర రాయితీ ఇచ్చారన్నారు. 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పింఛన్ అందజేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదేనన్నారు. గీత కార్మికులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా నీరా యూనిట్లు స్థాపించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు.

నివాసం ఉన్న చోటే ఉద్యోగాలు

బీసీ బిడ్డలకు ఉన్నత విద్య అందించడంతో పాటు ఉన్నత స్థానాల్లో కూడా నిలవాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం సివిల్ సర్వీసెస్, డీఎస్సీ, గ్రూప్ 2 సహా ఇతర పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత చదువులు చదివి పొట్టచేత పట్టుకుని నిరుద్యోగులు ఉద్యోగాలకు వలసలు వెళ్లే బాధలు తప్పేలా సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. విద్యాభ్యాసం పూర్తి కాగానే, స్థానికంగా ఉద్యోగాలు లభించేటట్లు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పరిశ్రమలు నెలకొల్పుతున్నారని మంత్రి సవిత వెల్లడించారు. హిందూపురం నందమూరి అడ్డా...హిందూపురం నియోజక వర్గం నందమూరి వంశీయులకు అడ్డాగా మారిందని మంత్రి సవిత అన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్... నేడు లెజండరీ నటుడు నందమూరి బాలకృష్ణకు హిందూపురం ఆదరిస్తూ వస్తోందన్నారు. హిందూపురం అభివృద్ధి ఎమ్మెల్యే బాలకృష్ణ అవిరళ కృషి చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలో పరిశ్రమల స్థాపనతో పాటు మౌలిక సదుపాయలను కూడా పెద్ద ఎత్తున కల్పిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఈడిగ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు మంత్రి సవిత చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఇంటర్ లో 80 శాతం మార్కులుపై పైబడిన సాధించిన ఈడిగ విద్యార్థులకు రూ.10 వేలు, 80 శాతం కంటే తక్కువ వచ్చిన విద్యార్థులకు రూ.8 వేల చొప్పున అందజేశారు. ఇంటర్ లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లను మంత్రి సవిత అందజేశారు. టెన్త్ లో 80 శాతం మార్కులు సాధించిన ఈడిగ విద్యార్థులకు రూ.5 వేల చొప్పున అందజేశారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థులకు రూ.15 వేల చొప్పున అందజేశారు. 80 శాతం కంటే తక్కువ వచ్చిన విద్యార్థులకు రూ.3 వేల చొప్పున అందజేశారు. ప్రతిభా పురస్కారాలు అందజేసిన ఈడిగ సామాజిక సంక్షేమ సంఘ ప్రతినిధులను మంత్రి సవిత అభినందించారు. విద్యార్థులు విద్య పట్ల పూర్తి స్థాయి దృష్టి సారించాలని, తల్లిదండ్రుల ఆశలు నెరవేరుస్తూ అనుకున్న లక్ష్యాలకు చేరాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కుమార్ హరికృష్ణ, గోపాల్, మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య గౌడ్, అధిక సంఖ్యలో ఈడీగ సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ఇచ్చిన ఎనర్జీ బూస్ట్ ఎన్నికల వరకు ఉంటుంది



**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-గుడివాడలో సీఎం చంద్రబాబు పర్యటన దిగ్విజయం:కూటమి నాయకుల హర్షం**

**-పర్యటన విజయవంతం చేసిన ప్రజలకు, కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు**

**-గుడివాడ టీడీపీ కార్యాలయంలో కూటమి నేతల ప్రెస్ మీట్ -ఐ లవ్ గుడివాడ ప్రాజెక్ట్ సీఎంకు బాగా నచ్చింది: ఎమ్మెల్యే -వైబులిటీ ప్రాజెక్టులతో వస్తే...మంజూరు చేస్తానని సీఎం హామీ ఇచ్చారు:ఎమ్మెల్యే రాము -గుడివాడ అభివృద్ధిని చూసి సీఎం అదనపు సమయం ఇక్కడే ఉన్నారు:రావి -పరదాల జగన్‌ను చూసిన ప్రజానీకం...ఆంక్షలు లేని చంద్రబాబు పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు: యలవర్తి -సీఎం పర్యటనపై సాక్షి మీడియా, వైసిపి సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండించిన: నేతలు**

గుడివాడ, జులై 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ )

సీఎం గుడివాడ టూర్ ఎంత విజయవంతంగా జరిగిందో అందరూ చూశారని, అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరై పర్యటనను విజయవంతం చేశారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.ఆదివారం ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుడివాడలో అందరం కలిసి సాగుతున్నామని, ఎదురు లేని నియోజకవర్గం అని సీఎం స్వయంగా చెప్పారని,గుడివాడలో చేసిన అభివృద్ధిని సీఎం అభినందించారని,ఆయన చూపిన మార్గంలోనే నడుస్తూ ఇంత అభివృద్ధిని చేసుకోగలిగామన్నారు.ఒకే కుటుంబంగా కలిసి పనిచేస్తున్నామని విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, మూస పద్ధతిలో కాకుండా కొత్త ఆలోచనలతో అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థిక పరిస్థితి కుదుటపడితే మరింత అభివృద్ధి ప్రాజెక్టులు గుడివాడకు వస్తాయని . గుడివాడ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు .తండ్రి సమానులు సీఎం ఇంత ఆనందంగా ఉండటం నేను స్వయంగా ఎప్పుడు చూడలేదని, సీఎం ఇచ్చిన ఇన్‌స్పిరేషన్, సూచనలను అక్షరాలా ఆచరిస్తామని, ప్రజలు హర్షించే ప్రాజెక్టులు తీసుకురావాలని సీఎం సూచించారని అన్నారు.ప్రణాళికతో వస్తే మరిన్ని ప్రాజెక్టులు మంజూరు చేస్తానని సీఎం హామీ ఇచ్చారని, ప్రజలు మెచ్చే ఐడియాస్ తో ముందుకు వెళ్లాలని సీఎం చంద్రబాబు తనతో అన్నారని,గుడివాడలో ప్రజలు మెచ్చేలా ముందుకు సాగుతున్నారని సీఎం అన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చే ఛాలెంజ్ లు స్వీకరించి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నా,గుడివాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, మంత్రి నారాయణ, కలెక్టర్ బాలాజీకి సీఎం చెప్పారని,గుడివాడలో అందరం ఐక్యంగా కలిసి ఉండటం సీఎంకు బాగా నచ్చిందన్నారు.అభివృద్ధి నివేదిక గత ప్రభుత్వంతో పోల్చడం లేదని, రెండేళ్ల ప్రగతి నివేదికలనే సీఎం పరిశీలించారు.నందివాడ మండల తాగునీటి సమస్య పరిష్కారానికి సీఎం సూచనలతో ప్రత్యేక ప్రాజెక్ట్ రూపొందిస్తున్నామన్నారు.ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, బిజెపి నేత అంగడాల సతీష్, జనసేన నాయకుడు సందు పవన్, సాయన రాజేష్ కామెంట్స్ ఐదేళ్లు జగన్ పాలనలో అరాచకాలు చూశాం... ఇప్పుడు సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్నాం.గతంలో కొడాలి నాని కబ్జాలు, అరాచకాలు చూశాం ఇప్పుడు నష్టపోయిన ప్రజలకు న్యాయం చేశామన్నారు.నిజాయితీగా, స్వచ్ఛమైన పరిపాలన అందిస్తున్నామని,24 గంటల్లోనే పర్యటనను విజయవంతం చేసిన ఎమ్మెల్యే రామును సీఎం అభినందించారు.కూటమి ఐక్యతను చూసి సీఎం హర్షం వ్యక్తం చేశారు.సీఎం పర్యటన దిగ్విజయంగా జరిగి, చంద్రబాబు అభివృద్ధి నివేదికలు పరిశీలిస్తేసాక్షి మీడియా, వైసిపి సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేయడం దుర్మార్గమని అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఐక్యంగా ముందుకు సాగుతాం స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, రూరల్ మండలం టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి,లింగం ప్రసాద్, జనసేన నాయకులు వేమూరి త్రినాథ్, టిడిపి నాయకులు వసంతవాడ దుర్గారావు , షేక్ ఇబ్రహీం,ముళ్ళపూడి రమేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## 72వ జాతీయ చలన చిత్ర పురస్కార విజేతలకు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు

**–నిహారిక కొణిదెల నిర్మించిన కమిటీ కుర్రోళ్లు ఉత్తమ చిత్రంగా ఎంపిక కావడంఅభినందనీయం: మంత్రి దుర్గేష్ నేషనల్ ఫిలిమ్స్ లో 9 అవార్డులతో టాలీవుడ్ సత్తా చూపించడం గర్వంగా ఉంది:మంత్రి దుర్గేష్**



అమరావతి, జులై 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ )72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలలో టాలీవుడ్ ఏకంగా 9 జాతీయ అవార్డులను కైవసం చేసుకుని దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడంపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. “భారతీయ చలనచిత్ర రంగంలో తెలుగు సినిమా మరోసారి తన జైత్రయాత్రను చాటిచెప్పడం ఆనందంగా ఉంది. నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వేదికపై 9 పురస్కారాలతో టాలీవుడ్ తన విశ్వరూపాన్ని ప్రదర్శించడం ప్రతి ఒక్క తెలుగువారికీ గర్వకారణం. ముఖ్యంగా నిహారిక కొణిదెల సమర్పణలో, పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ మరియు శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై యువ ప్రతిభతో తెరకెక్కిన ‘కమిటీ కుర్రోళ్లు’ చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా ఎంపిక కావడం అభినందనీయం. పల్లెటూరి నేపథ్యంలో స్నేహం,కుటుంబ బంధాలు, సామాజిక విలువలు, భావోద్వేగాలను వెండితెరపై ఆవిష్కరించి జాతీయ అవార్డును అందుకోవడం ఈ చిత్ర బృందం సాధించిన ఘన విజయం” అని కొనియాడారు.తెలుగు సినిమా కేవలం కమర్షియల్ హంగులకే పరిమితం కాకుండా.. కథ, కథనం, నటన, సాంకేతిక నైపుణ్యం, కాస్ట్యూమ్ డిజైనింగ్, మేకప్ మరియు అద్భుతమైన నిర్మాణ విలువలు.ఇలా 24 క్రాఫ్టుల్లోనూ తన తిరుగులేని ప్రతిభను చాటుకుందని మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. వెండితెరపై తెలుగు వారి సృజనాత్మకతకు, కష్టానికి దక్కిన గౌరవం ఈ జాతీయ పురస్కారాలని ఆయన పేర్కొన్నారు.భారతీయ చలనచిత్ర యవనికపై మన సినిమా కీర్తి పతాకాన్ని ఎగురవేసి, తెలుగు చిత్ర పరిశ్రమ గర్వపడేలా చేసిన నటులు, దర్శకులు, నిర్మాతలు మరియు సాంకేతిక నిపుణులతో కూడిన చిత్ర బృందాలన్నింటికీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఈ ప్రకటన ద్వారా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో తెలుగు సినిమా మరిన్ని అంతర్జాతీయ శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## పి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

**–కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**




మచిలీపట్నం, జూలై 19( అజయ్ నారగాని - నేటి శుభోదయ )ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ.ఆర్ కోడ్ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ.ఆర్ కోడ్ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ.ఆర్ కోడ్ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్కులు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు. క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ చేరుతుందని అన్నారు. అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.

## క్రీడలే యువత భవిష్యత్తు -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**–ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో కటారి శ్రీనివాసరావు స్మారక బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే –గుడివాడ నుండి జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దుతాం –స్టేడియాన్ని ఆధునిక స్థాయిలో అభివృద్ధి చేస్తాం**



గుడివాడ, జులై 19 (అజయ్ నారగాని -నేటి శుభోదయ) చదువు, క్రీడలే యువత భవిష్యత్తు అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడలో క్రీడలు, క్రీడాకారుల అభ్యున్నతికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఆదివారం గుడివాడ ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియం క్రీడా కోలాహలంతో మార్మోగింది. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో దివంగత కటారి శ్రీనివాసరావు స్మారక జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఆదివారం శ్రీకారం చుట్టారు.గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు దివంగత కటారి శ్రీనివాసరావు చిత్రపటానికి ఎమ్మెల్యే రాము, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరావు, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం క్రీడాకారుల మధ్యకు వెళ్లి రాకెట్ పట్టి షటిల్ ఆడిన ఎమ్మెల్యే రాము యువ క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ముందుగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూఈ స్టేడియం అభివృద్ధికి కృషిచేసిన పెద్దలు కటారి శ్రీనివాసరావు స్మారకార్థం క్రీడాకారులను ప్రోత్సహించేలా పోటీలు నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఏడాది పొడవునా పోటీలు నిర్వహించి గుడివాడ క్రీడా రంగాన్ని బతికిస్తోందనీ కొనియాడారు. స్టేడియం కమిటీ వారి సేవలకు నా హృదయపూర్వక అభినందనలనీ ఎమ్మెల్యే రాము ప్రశంసించారు.గుడివాడ పేరు దేశవ్యాప్తంగా నిలిచేలా, ఇక్కడి నుండే జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు రావాలనీ ఆయన ఆకాంక్షించారు. ఇప్పుడున్న స్టేడియం ట్రెండ్ను మార్చాలనీ, ఆధునిక మౌలిక సదుపాయాలతో దీన్ని రాష్ట్రంలోనే ప్రముఖ స్టేడియంగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం అవుతారని ఎమ్మెల్యే రాము అన్నారు.క్రీడలే యువతకు దిశ, డ్రగ్స్ వైపు కాకుండా క్రీడల వైపు అడుగులు వేయాలనీ, చదువుతో పాటు క్రీడల్లో రాణించే ప్రతి విద్యార్థిని ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుంది అని పిలుపునిచ్చారు.పోటీల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, స్టేడియం కమిటీ పెద్దలు వల్లభనేని ప్రసాద్, బొగ్గారపు తిరుపతయ్య, స్టేడియం కోచ్ మారెళ్ల వెంకటేశ్వరరావు, కోచ్ లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



సింగనమల, నేటి శుభోదయ ::: సింగనమల మండలం పరిధిలోని లోలూరు గ్రామానికి చెందిన బండి వీరనారప్పకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన 1,74000వేల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మరియు అర్హులైన కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చెక్కు అందుకున్న బండి వీరనారప్ప కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే బండారు శ్రావణికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్ , శోధన పల్లి మాజీ సర్పంచ్ రామంజి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 23 న విజయవాడలో కురుబ ,కురుమ కార్యవర్గ సమావేశం



అనంత పురం జూలై 19 నేటి శుభోదయ :ఈ నెల 23 న గురువారం న విజయవాడ - రాష్ట్ర రాజధానిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ ,కురుమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంజరుగుతుంది. సమావేశంలో చర్చించే ముఖ్య అంశాలు: 1. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన మండల కమిటీలు, జిల్లా కమిటీలులి 2. రాష్ట్రంలో కురుబలపై జరుగుతున్న దాడులులి 3. ప్రభుత్వం ద్వారా కేటాయించవలసిన నామినేటెడ్ పదవులు ఎమ్మెల్సీ టీటీడీ బోర్డు మెంబర్, జడ్పిటిసి చైర్మన్, ఎంపీపీ 4. రాష్ట్ర రాజధానిలో కనకదాస భవనం ట్రస్ట్ ఏర్పాటు5. రాష్ట్ర యువత కమిటీ ఏర్పాటులి రాష్ట్ర యువజన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిల కార్యవర్గం ఎన్నిక పిలుపు: కురుబ, కురుమ సంఘ సభ్యులు, నాయకులు, కులంపై ప్రేమ ఉన్న ప్రతి యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమావేశంలో తప్పకుండా పాల్గొని కులానికి సేవ చేయాలని మనవి.కురుబ కురుమ కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్ కె మల్లికార్జున తెలిపారు..రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఐక్యతే మన బలం -- సంఘ అభివృద్ధియే మన లక్ష్యం స్థలం : విజయవాడ సాంబమూర్తి రోడ్ దుర్గాపూర్ విజయనర్సింగ్ హోమ్ నందు సమావేశం జరుగుతుందని రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు మల్లికార్జున ఓ ప్రకటనలో తెలిపారు..

## భానుప్రతాప్పూర్ లో 11 వ జాతీయ కోయ

**గోండి భాషా ప్రామాణికరణ– కోయ గోండి భాషకి భాషా గుర్తింపు కోసం, ఆదివాసీ భాషల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధి కోసం డిమాండ్ – కోయ గోండి భాష ప్రామాణికరణ జాతీయ సమన్వయకర్త మడివి నెహ్రూ**




చింతూరు,నేటి శుభోదయ ::: విశ్వ కోయ గోండి భాషా దినోత్సవం సందర్భంగా చతిస్గడ్ రాష్ట్రంలో కాంకేర్ జిల్లా, భానుప్రతాప్పూర్ లో , జాతీయ కోయ గోండి భాషా ప్రామాణికరణ సమన్వయ కమిటీ నేతృత్వంలో, గోండ్వాన సమాజ్ సమన్వయ సమితి ఆధ్వర్యంలో జులై 18 నుంచి 22 వరకు ఐదు రోజులపాటు జరుగుతున్న 11 వ జాతీయ కోయ – గోండి భాషా ప్రామాణికరణ వర్కుషాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా జాతీయ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీ ఛైర్మెన్ ఫగ్గన్ సింగ్ కులస్తే పాల్గొన్నారు . ఈ సందర్భంగా సమన్వయకర్త మడివి నెహ్రూ నేతృత్వంలో కోయ గోండి భాషకి అధికారికంగా భాషా గుర్తింపు అందించాలని, ఆదివాసీ ప్రాంతాలలో మాతృభాషలో ప్రాథమిక విద్య అందించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఆదివాసి భాషల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధిని కేటాయించాలని, ప్రతి ఐటీడీఏలో స్థానిక ఆదివాసి భాషల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక బద్ధమైన కార్యచరణ చేపట్టాలని, ఆదివాసి ప్రాంతంలో స్థానిక ఆదివాసి భాషలలో విద్యాలయాలు ఏర్పాటు చేయడం కోసం చర్యలు చేపట్టాలని విన్నవించారు. అనంతరం వర్క్ షాప్ ను ఉద్దేశించి కేంద్రమంత్రి కులస్తే మాట్లాడుతూ ముందుగా దేశవ్యాప్త కోయ గోండి సమాజానికి విశ్వ కోయ గోండి భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే నేను లోక్ సభలో కోయ గోండి భాషకి భాషా గుర్తింపు కోసం లేవనెత్తానని, త్వరలోనే సాధించుకుంటామనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2017 లోనే నాటి హోం మంత్రిని కలిసి కోయ గోండి భాష అధికారిక గుర్తింపు కోసం నాటి ప్రభుత్వంతోనే చర్చించానని గుర్తు చేశారు. అలానే స్థానికంగా మీ మీ రాష్ట్రాల్లో ని ప్రాంతాల్లో భాషా పరిరక్షణ, భాష ఉపయోగాన్ని, భాషా సాహిత్యాన్ని గణనీయంగా వృద్ధి చేయాలని, భాషా గుర్తింపు కేవలం మౌఖికంగా సాధ్యం కాదని, సాహిత్యం ఆధారంగానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. భాష గుర్తింపు అనివార్యమని ప్రభుత్వం గుర్తించేంతగా మన సమాజంలో భాషా ప్రయోగం ఉపయోగాన్ని, సాహిత్యాన్ని పెంపొందించాలని స్పష్టం చేశారు. అలానే మాతృభాషలో ప్రాథమిక విద్యను అందించే విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని సమాజం ముందుకు రావాలని తెలియజేశారు. ఆదివాసీల భాషాభివృద్ధి కోసం నిధులు కేటాయించే విషయాన్ని జాతీయ గిరిజన సంక్షేమ శాఖ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కోయ గోండి ప్రతినిధులతోపాటు ఆంధ్రప్రదేశ్, చింతూరు నుండి మడివి వీరయ్య, మడకం లక్ష్మణ్ రావ్, గోరం రాఘవయ్య, తెలంగాణ నుండి భద్రాచలం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధులు, ఒడిశా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర చత్తీస్గడ్, జార్ఖండ్ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: వేజండ్ల శ్రీనివాసరావు




బాపట్ల నేటి శుభోదయ (రవి కిరణ్)జులై 19 :ఒక్క మొక్కను నేడు నాటితే రేపటి తరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించినట్లేనని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని మొదటి వార్డు రామకృష్ణపురం లో 3150 రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉదయ్ పిలాని పిలుపు మేరకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 100 జామ మొక్కలను నాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్ల వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించడంతో పాటు గాలి కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణం పచ్చదనంతో కళకళలాడుతుందని తెలిపారు. పక్షులు, జంతువులకు ఆశ్రయం లభించడమే కాకుండా వర్షపాతం మెరుగుపడేందుకు, భూమి ఉష్ణోగ్రత తగ్గేందుకు చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. “ఒక్క మొక్క నాటండి... ప్రకృతిని కాపాడండి” అనే సందేశంతో ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు సెక్రెటరీ షేక్ మస్తాన్ వలి, కోశాధికారి కోళ్లపూడి బాలాజీ, కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోళ్లపూడి ఉపేంద్ర గుప్త, కొల్లా శ్రీనివాసరావు, ఎం సుధీర్ కుమార్, నల్లమల్లి శ్రీనివాసరావు, టి. మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## 104 ఏళ్ల వృద్ధురాలి కన్నీటి విజ్ఞప్తి

**నా భూమి నాకు ఇప్పించండి- సర్వే నంబర్-310 భూమిపై ఆక్రమణ ఆరోపణలు**

**1965 నాటి కొనుగోలు పత్రాలు, వారసత్వ ఆధారాలు మీడియా ముందుంచిన కుటుంబ సభ్యులు**




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన 104 ఏళ్ల వెలుతురు భద్రమ్మ తన కుటుంబ వారసత్వ భూమిని తిరిగి ఇప్పించాలని కోరుతూ ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో భావోద్వేగానికి గురయ్యారు. తన భర్త వెలుతురు చిన్న వెంకయ్య 1965లో కొనుగోలు చేసిన సర్వే నంబర్–310లోని భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేసి, దొంగ పత్రాల ఆధారంగా తమదేనంటూ హక్కు చెలాయిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా భద్రమ్మ కుటుంబ సభ్యులు 1965 నాటి కొనుగోలు పత్రాలు, సర్వే రికార్డులు, వారసత్వ ధ్రువపత్రాలు, ఇతర సంబంధిత ఆధారాలను విలేకరుల ఎదుట ప్రదర్శించి, వాటి ప్రతులను మీడియా ప్రతినిధులకు అందజేశారు. తమ వద్ద ఉన్న పత్రాలన్నీ చట్టబద్ధమైనవేనని, అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. భద్రమ్మ మనవడు వెలుతురు వీరకుమార్ మాట్లాడుతూ తన తండ్రి అనారోగ్యంతో మరణించిన తర్వాత కుటుంబ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు భూమిని అక్రమంగా తమ పేర్లకు మార్చుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం దొంగ పత్రాలు చూపిస్తూ భూమిని ఆక్రమించుకుని, తాము భూమి వద్దకు వెళ్లిన ప్రతిసారి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూ వివాదంపై ఇప్పటికే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాదర్బార్లో భద్రమ్మ కుటుంబ సభ్యులు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. వృద్ధురాలి పరిస్థితిని స్వయంగా మంత్రికి వివరించి, 1965 నాటి కొనుగోలు పత్రాలు, వారసత్వ ఆధారాలను చూపించినట్లు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత రెవెన్యూ అధికారులకు విచారణ చేపట్టి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు పూర్తి పరిష్కారం లభించలేదని, అందుకే మరోసారి మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా వెలుతురు భద్రమ్మ కన్నీటి పర్యంతమై మాట్లాడుతూ, “నా కొడుకుని పోగొట్టుకున్నాను. ఇప్పుడు నా మనవళ్లను కూడా పోగొట్టుకునే పరిస్థితి రావొద్దు. నాకు 104 ఏళ్లు. నడవడమే కష్టంగా ఉంది. ఈ వయసులో కలెక్టర్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని కూడా కలిసి మా గోడు చెప్పాం. ప్రజాదర్బార్లో వినతిపత్రం ఇచ్చాం. అధికారులు న్యాయం చేస్తారని ఎదురుచూస్తున్నాం. నా ప్రాణం ఉన్నప్పుడే మా భూమి మాకు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి” అంటూ వేడుకున్నారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు సర్వే నంబర్–310 భూమిపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు వెలికితీసి అక్రమ కబ్జాదారుల నుంచి తమ భూమిని తిరిగి అప్పగించాలని భద్రమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. 104 ఏళ్ల వయసులోనూ న్యాయం కోసం ఒక వృద్ధురాలు చేస్తున్న ఈ పోరాటం.

## బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన జిల్లా పోలీసు అధికారులు




బాపట్ల నేటి శుభోదయ (రవి కిరణ్)జులై 19 :నేర నియంత్రణ, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులుబాపట్ల టౌన్, వాడరేవులో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 47 అనుమానిత వాహనాలు సీజ్నేర నియంత్రణ, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల కట్టడే ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఆదివారం బాపట్ల జిల్లాలోని చీరాల, బాపట్ల సబ్‌డివిజన్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాడరేవు గ్రామంలోని వైఎస్సార్ కాలనీలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 17 అనుమానిత ద్విచక్ర వాహనాలను, బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీఎం పల్లిలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో 30 అనుమానిత ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.చీరాల డీఎస్పీ ఎం.డి.మొయిన్ ఆధ్వర్యంలో చీరాల సబ్‌డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాడరేవు గ్రామంలోని వైఎస్సార్ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 17 అనుమానిత ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.బాపట్ల డీఎస్పీ చంద్రమౌళి ఆధ్వర్యంలో బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీఎం పల్లిలో సబ్‌డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సోదాల్లో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 30 అనుమానిత ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టడం, నేరాలను నియంత్రించడం ప్రధాన లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఆ ప్రాంతాల్లోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారన్నారు. తక్కువ ధరకు లభిస్తున్నాయని భావించి సరైన పత్రాలు లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని, అవి దొంగిలించబడినవి లేదా ఏదైనా నేరానికి ఉపయోగించిన వాహనాలు అయి ఉండే అవకాశం ఉందని, అలాంటి వాహనాలను కొనుగోలు చేసి ఇబ్బందులకు గురికావద్దని ప్రజలకు సూచించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, క్రయవిక్రయాలను అరికట్టేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. అందులో భాగంగా గతంలో గంజాయి క్రయవిక్రయాలకు పాల్పడిన వారిపై నిరంతరం నిఘా ఉంచినట్లు తెలిపారు.ఎవరైనా ఎక్కడైనా చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నా, గంజాయి వంటి మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు పాల్పడుతున్నా, అనుమానిత వ్యక్తుల కదలికలు గమనించినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112కు లేదా బాపట్ల జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8333813228కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## వైరా మున్సిపాలిటీలో డాక్టర్ మురళీకృష్ణ జోక్యం లేదు

**– ఆరోపణలు నిజం లేదు ఎవరి పెత్తనం లేదు**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పాలకవర్గంలో చైర్మన్, వైస్ చైర్మన్ ల మధ్య అంతర్గత పోరు మొదలైంది. అధికార పార్టీ లో ఉన్న చైర్మన్ భర్త మురళీకృష్ణ పై అదే పార్టీలో ఉన్న వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంపై కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంసంగా మారింది. అసలు వివాదం ఎక్కడంటే మున్సిపాలిటీ పరిధిలో కొన్నిళ్లుగా సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ జీవించే వారున్నారు. వీరు ఓ ట్యాంకర్ ద్వారా ఆయా వ్యర్థాలను తరలించే పనుల్లో ఉపాధి పొందుతున్నారు. ఏపీలోని చింతలపూడి కి చెందిన మరో వ్యక్తి తన ట్యాంకర్లకు మున్సిపాలిటీ నుంచి ఇటీవల అనుమతి కోసం దరఖాస్తు చేసుకొని సెప్టిక్ ట్యాంకర్ లను స్థానికంగా తిప్పుతున్నారు. ఏపీకి చెందిన వారికి అనుమతిస్తే ఇదే వృత్తిపై ఆధారపడిన స్థానికులు ఇబ్బంది కలుగుతుందని స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వాలనేది వైస్ చైర్మన్ వాదన, వైరా పట్టణం పెరుగుతోందని జనాభా పెరుగుతోందని కొన్ని వేల గృహాలు ఉన్నాయని అనుమతిస్తే స్వచ్ఛతతో పాటు పాత, కొత్తవారు ఉపాధి పొందవచ్చునని మురళీకృష్ణ వాదన, దీనిపై భిన్నభిప్రాయాలు నెలకొన్నాయి. దీనిపై చర్చించుకునే క్రమంలో కొద్దిపాటి సంభాషణ ఘాటుగా జరిగింది. కొద్ది రోజులు గా జరుగుతున్న ఈ వ్యవహారం వివాదం గా మారింది. ఈ క్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ భర్త డాక్టర్ కాపా మురళీకృష్ణ పెత్తనం చెలాయిస్తున్నాడని మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశాడు. వైస్ చైర్మన్ కట్ల సంతోష్ చేసిన ఫిర్యాదు ఆరోపణల్లో నిజం లేదనివైరా మున్సిపాలిటీ అభివృద్ధిలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పాలకవర్గ సభ్యులు అనుమతి ఆమోదంతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, జరుగుతాయని కూడా తెలిపారు. వైరా మున్సిపాలిటీ కార్యాలయం ప్రజల ఆస్తి అని కార్యాలయానికి ఎవరైనా రావచ్చని ఎలాంటి నిబంధనలు లేవని మున్సిపల్ చైర్మన్ ఆమోదంతోనే పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. మున్సిపాలిటీని పాలకవర్గం స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అనుమతితో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మున్సిపాలిటీకి 68 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని వాటిని టెండర్ల ప్రక్రియ ద్వారా పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీలో చైర్మన్, వార్డ్ కౌన్సిలర్లు భర్తలు మున్సిపాలిటీలో పెత్తనం చలాయిస్తున్నారనేది వాస్తవం కాదని తేల్చి చెప్పారు. మున్సిపాలిటీ పాలకవర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

# ఇస్రో తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగంలో భాగమైన శ్రీ చైతన్య విద్యార్థి వినయ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఐఎస్ఆర్ఓ) శ్రీహరికోటలో నిన్న విజయవంతంగా నిర్వహించిన భారతదేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ ప్రయోగం లో శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్, ఖమ్మం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన పూర్వ విద్యార్థి వినయ్ కుమార్ ఇంజనీర్ గా బాధ్యతలు నిర్వర్తించడం కళాశాలకు గర్వకారణమని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత అంతరిక్ష పరిశోధనా కార్యక్రమంలో తమ కళాశాల పూర్వ విద్యార్థి భాగస్వామి కావడం ప్రతి అధ్యాపకుడికి, విద్యార్థికి, యాజమాన్యానికి గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే ప్రపంచస్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని వినయ్ కుమార్ మరోసారి నిరూపించారని అన్నారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు పొందే నాణ్యమైన సాంకేతిక విద్య, ఆధునిక ప్రయోగశాలలలో అందించే ప్రాక్టికల్ శిక్షణ, పరిశోధనా దృక్పథం, క్రమశిక్షణ, నైతిక విలువలు మరియు అధ్యాపకుల నిరంతర మార్గదర్శకత్వం విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విద్యా వాతావరణాన్ని కళాశాల ఎల్లప్పుడూ కల్పిస్తోందని చెప్పారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ విద్యార్థి దశలో తరగతి గది బోధనతో పాటు ల్యాబ్‌లలో పొందిన ప్రాక్టికల్ అనుభవం, మినీ, మెజర్ ప్రాజెక్టులు, సాంకేతిక కార్యక్రమాల్లో పాల్గొనడం, పరిశ్రమలతో అనుసంధానం, అధ్యాపకుల నిరంతర ప్రోత్సాహం వినయ్ కుమార్ విజయానికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. కళాశాలలో అలవర్చుకున్న క్రమశిక్షణ, సమయపాలన, సమస్యలను విశ్లేషించే నైపుణ్యం, జట్టు భావన వంటి లక్షణాలే నేడు ఇస్రో వంటి అత్యున్నత సంస్థలో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించడానికి దోహదపడ్డాయని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు కేవలం డిగ్రీలను అందించడమే కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యే నైపుణ్యం కలిగిన ఇంజినీర్లను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ భవిష్యత్ సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వినయ్ కుమార్ సాధించిన ఈ ఘనత కళాశాల విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని, ఈ విజయం మరెందరో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో జాతీయ, అంతర్జాతీయ విజయాలను సాధించే విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కళాశాల కట్టుబడి ఉందని తెలిపింది.ఈ సందర్భంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డీన్ డాక్టర్ వి. సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ చార్యులు, శ్రీ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు శ్రీ వినయ్ కుమార్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి భారతదేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, శ్రీ చైతన్య విద్యాసంస్థలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# హైదరాబాద్ బెంగళూరుకు వయా ధర్మవరం పుట్టపర్తి మీదుగా బుల్లెట్ రైలు రాక పుట్టపర్తికి మహర్దశ

కూటమి ప్రభుత్వం లో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టికి ఇది మరో మైలురాయి

కూటమి ప్రభుత్వం లో పుట్టపర్తి ప్రపంచ పర్యాటక రంగంలోనే కాకుండా యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్ట్, ఆమడ గూరు కు అతిపెద్ద రిలయన్స్ సోలార్ భారీ ప్లాంట్,బుక్కపట్నం చెరువు లో బోటింగ్ సత్యసాయి సాగరమాల పర్యాటక రంగం వైపు అభివృద్ధికి చర్యలు

సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతో ధర్మవరం, పుట్టపర్తి మీదుగా బుల్లెట్ రైలు నడిపేలా ఎంతో మంచి నిర్ణయం.

పుట్టపర్తికి విచ్చేసే దేశ విదేశాల భక్తులతోపాటు

పట్టు చీరలకు ప్రసిద్ధిగాంచిన ధర్మవరం, పుట్టపర్తి మీదుగా బెంగళూరుకు బుల్లెట్ రైలు రాక సత్యసాయి జిల్లా రూపురేఖలు మారడం ఖాయం.

ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు.

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి .

అనంత పురం బ్యూరో జూలై 19 నేటి శుభోదయ:హైదరాబాదు నుంచి బెంగళూరుకు హై స్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు చేసి ధర్మవరం పుట్టపర్తి మీదుగా బుల్లెట్ రైలు నడిపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయంతో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి మహర్దశ రానుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ బెంగళూరు కారిడార్ ఏర్పాటు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు ధర్మవరం పుట్టపర్తి మీదుగా బుల్లెట్ రైలు ప్రయాణం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయనీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు రైల్వే శాఖ వీటిపై దృష్టి సాధించడం ఎంతో సముచితమైన నిర్ణయం అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. బుల్లెట్ రైలు రాక వల్ల ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి భక్తులు రాక పెరగడమే కాకుండా సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో ఏర్పాటు కానున్న ఇతర విమానాల తయారీ ప్రాజెక్టు తోపాటు మరెన్నో అంతర్జాతీయ సంస్థలు సత్యసాయి జిల్లాకు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనివల్ల సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి, పెనుగొండ, హిందూపురం, ధర్మవరం, కదిరి ,మడకశిర, రాప్తాడు నియోజకవర్గాలతోపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల ప్రయాణ సౌకర్యం తోపాటు అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. హైదరాబాద్ బెంగళూరు కారిడార్ మధ్యలో ఉన్న ఏపీ రాష్ట్రంలోని కర్నూలు అనంతపురం సత్యసాయి జిల్లాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ బుల్లెట్ రైలు ఏర్పాటు వల్ల ప్రపంచ ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తి,పట్టుచీరలకు ఎంతో ప్రసిద్ధిగాంచిన ధర్మవరం ,సమీపంలో ఉన్న అంతర్జాతీయ పేరుగాంచిన కియా కార్ల ఫ్యాక్టరీ తో పాటు శ్రీకృష్ణదేవరాయల రెండవ రాజధాని అయిన పెనుగొండ, పర్యాటక ప్రాంతమైన హిందూపురం నియోజకవర్గం లోని లేపాక్షి, గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన తిమ్మమ్మ మర్రిమాను, కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం కటారుపల్లి యోగివేమన వంటి ఎన్నో పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఈ బుల్లెట్ రైలు నడిపేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడం ఎంతో సముచిత నిర్ణయం అన్నారు. అందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు,రైల్వే శాఖ మంత్రి కి , ఆ శాఖ రైల్వే అధికారులకు ,రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఎస్సీ హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులతో మమేకమవుతూ సమస్యలు తెలుసుకున్న దగ్గుపాటి

**విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన కిట్లను అందజేసిన దగ్గుపాటి.. ఈ ఏడాది మరో లక్ష మందికి అదనంగా తల్లికి వందనం**

అనంత పురం బ్యూరో జూలై 19 నేటి శుభోదయ:పిచ్చి తుగ్లక్ విధానాలతో విద్యార్థి లోకంలో జగన్.. తుగ్లక్ మామయ్యగా ముద్ర వేసుకున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహం సమీపంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఎస్సీ,బిసి హాస్టల్ విదార్థిని, విద్యార్థులతో మమేకమవుతూ గడిపారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన సామాగ్రిని ఆయన అందజేశారు. ఇందులో స్కూల్ యూనిఫామ్, నైట్ డ్రెస్, స్పోర్ట్స్ షూ, ట్రంకు పెట్టెలు, భోజనం ప్లేట్లు వంటివి ఉన్నాయి. ముందుగా వసతి గృహానికి వచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటికి విద్యార్థులు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వసతి గృహాన్ని మొత్తం ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మమేకమవుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితోనే భోజనం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన కిట్లను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. దాని ఫలితంగా ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు పోటీ ఏర్పడిందన్నారు. విద్యార్థులకు అందించే పుస్తకాలు, బ్యాగులు, చివరకు బెల్టుల మీద కూడా జగన్ రెడ్డి ఫోటోలు వేయించుకొని పిచ్చి తుగ్లక్ తరహాలో వ్యవహరించారన్నారు. దాని ఫలితంగా విద్యార్థులు ఆయన్ని తుగ్లక్ మామయ్య అని పిలుస్తున్నారన్నారు. పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్న ఉద్దేశంతో మంత్రి నారా లోకేష్ ఇప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ వంటి మహనీయుల ఫోటోలుతో విద్యార్థులకు కిట్లు అందజేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ధనాన్ని దుబారా చేస్తూ కిట్లు కొనుగోలు చేశారని విమర్శలు చేశారు. వీటిని 10 శాతానికి పైగా తగ్గించిన ఘనత మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలల్లో సైతం మధ్యాహ్నం భోజనాన్ని ప్రవేశపెట్టారన్నారు. గతంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో దొడ్డు బియ్యం ఉంటే ఇప్పుడు సన్న బియ్యంతో భోజనం అందజేస్తున్నారన్నారు. అంతేకాకుండా గత ఏడాది 63 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం కింద పదివేల కోట్ల రూపాయలు అందజేస్తే.. ఈ ఏడాది 64 లక్షల మందికి పదివేల కోట్లకు పైగా తల్లికి వందనం నిధులు ఈనెల 22వ తేదీన విడుదల చేయనున్నారని చెప్పారు. విద్యాశాఖలో ఆయన తెచ్చిన మార్పులు దేశంలోని ఆదర్శంగా నిలుస్తున్నాయని దగ్గుపాటి అన్నారు. అనంతపురం నగరంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పాఠశాలలను ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు.



దీనివలన 90 మంది ఉపాధ్యాయులు అదనంగా అనంతపురం నగరానికి వచ్చారని తెలిపారు. విద్యావ్యవస్థలో రానున్న రోజుల్లో మరిన్ని మార్పులు చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ భవన్ సాయిబాబా దేవాలయ అధ్యక్షుడు వైకుంఠం జయచంద్ర చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, మాజీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ లు పొట్లూరి కేశవ నాయుడు, సాకే లక్ష్మీనరసింహ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, టిడిపి నాయకులు సింగవరం రవి, వెంకట సుబ్బన్న, హాస్టల్ వార్డెన్ నాగర్జున, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నరసాపురం టీడీపీ సీనియర్ నాయకుడు పెదపాటి భీమరాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

**చిరంజీవి హాస్పిటల్ వారిచే 200 మందికి పైగా వైద్య పరీక్షలు ఉచిత మందులు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాజానగరం నియోజకవర్గం కోరుకొండ నరసాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దపాటి భీమరాజు ఆధ్వర్యంలో చిరంజీవి హాస్పిటల్ వారిచే ఉచిత మెడికల్ క్యాంపు భారీ ఎత్తున నిర్వహించారు. 'గ్రామ ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం' అనే లక్ష్యంతో. ఏర్పాటు చేసిన ఈ క్యాంపులో 200 మందికి పైగా గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. డాక్టర్లు బీపీ, షుగర్, వారికోస్ స్కానింగ్ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సర్జరీపై సూచనలు ఇస్తూ సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసి ఆరోగ్య సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పెదపాటి భీమరాజు మాట్లాడుతూ.. గ్రామంలోని పేదలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక పెద్దలు ఎంపీటీసీ పీత శ్రీను, పెదపాటి సాయి, కాళ్ళ ఏసుబాబు, దాకారపు తాతారావు, రాయపు రెడ్డి రాజారావు, దొంగల సూరి చంద్రరావు, ఇసుకపల్లి వెంకటరామయ్య, నరసింహమూర్తి, ఇంటి వెంకటేశులు, ఘంటసాల మోహన్, అంచూర్ గణేష్, పెదపాటి పోసిరత్నం, దాకరపు వెంకటేశ్వర్లు, మద్దిపాటి సీతారత్నం, కొప్పన నాగలక్ష్మి, అడ్డాల దుర్గారావు టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కోరుకొండ బాలికల వసతి గృహాన్ని అకస్మిక తనిఖీ చేసిన రాజానగరం ఎమ్మెల్యే 'బత్తుల'..!!

**– సాంఘిక సంక్షేమ వసతి గృహం విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..!**

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదివారం కోరుకొండ బాలికల హాస్టల్ని ఆకస్మిక తనిఖీ చేసారు. హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.హాస్టల్ నిర్వహణ, పౌష్టికాహారం, ఆహార నాణ్యత, నేర్పుతున్న చదువులు, అందుతున్న బట్టలు, హాస్టల్లో శుభ్రత, బాలికల ఆరోగ్యం, క్రమశిక్షణ వంటి అంశాలపై నేరుగా బాలికలను అడిగి, వారి సమస్యలను ఎమ్మెల్యే బలరామకృష్ణ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు, ఏవైనా తప్పులుంటే వెంటనే సరిదిద్దుకోవాలి, లేదంటే చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు.దూర ప్రాంతాల నుంచి చదువు కోసం వచ్చిన విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడమే మన ప్రధాన బాధ్యత. ఈ బాలికలే రేపటి మన భారతదేశపు భవిష్యత్తు అని దానికి అనుగుణంగా అందరూ క్రమశిక్షణతో విద్యార్థుల భవిష్యత్తు కోసం కష్టపడాలని హాస్టల్ నిర్వాహకులకు ఎమ్మెల్యే ఆదేశించారు. హాస్టల్ అవసరాలను ఎప్పటికప్పుడు సమీక్షించి, వాటిని పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని బలరామకృష్ణ అన్నారు..



# సింగరేణిని బలోపేతం చేస్తాం- కేంద్రంతో పోరాడి 'తాడిచర్ల 2' సాధించాం

**కరెంట్ కష్టాలకు చెక్**

**– 108 తరహాలోనే 'పవర్ అంబులెన్స్' సేవలు**

**– ఎల్ నినో' ముప్పుపై శాస్త్రవేత్తల హెచ్చరికలు**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

ఖమ్మం, నేటి శుభోదయ :::ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్‌ను అందించడమే కాకుండా, తెలంగాణకు మకుటాయమానమైన సింగరేణి సంస్థను బలోపేతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించిన ఆయన, ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లిలో మీడియాతో మాట్లాడారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచేలా, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా ప్రభుత్వం సరికొత్త పథకాలతో ముందుకు సాగుతోందని ప్రకటించారు.సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు తీవ్ర నిర్లక్ష్యం చేసిందని డిప్యూటీ సీఎం ధ్వజమెత్తారు. ఉన్న బొగ్గు గనులు ఖాళీ అవుతున్నా.. కొత్త బ్లాకుల కేటాయింపు కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని మండిపడ్డారు. కొత్త గని ఆపరేషన్‌లోకి రావడానికి 5-6 ఏళ్లు పడుతుందని తెలిసి కూడా, గత ప్రభుత్వం కొత్త బ్లాకుల వేలంలో పాల్గొనకుండా కుట్రపూరితంగా వ్యవహరించిందని అన్నారు. బీఆర్ఎస్ నిర్లక్ష్యం వల్ల సింగరేణి ఇప్పుడు ఇబ్బందుల్లో పడిందని విమర్శించారు. సింగరేణి కార్మికుల అకుంఠిత శ్రమ దీక్ష వల్లే సంస్థ బలంగా నిలబడిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత ఫైళ్లన్నీ బయటకు తీసి సింగరేణి హక్కుల కోసం కేంద్రంతో పోరాడామని భట్టి స్పష్టం చేశారు.యూపీఏ ప్రభుత్వం 2013లో తాడిచర్ల 2 బొగ్గు బ్లాక్ ను సింగరేణి కేటాయించిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలకులు పదేళ్లుగా ఆ విషయాన్ని పూర్తిగా పక్కన పడేశారని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా లీజ్ ఇవ్వకుండా అడ్డుపడిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం కేంద్రంతో పోరాడి ఈ బ్లాక్‌ను సాధించామని చెప్పారు. ఒడిశాలో ఉన్న నాని బ్లాక్ పర్మిషన్ల కోసం తానే పర్సనల్‌గా అక్కడికి వెళ్లి ఫారెస్ట్, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్‌లు పూర్తి చేయించానని అన్నారు.గత ప్రభుత్వం వేలానికి వెళ్లకపోవడం వల్లే సత్తుపల్లి, కోయగూడెం బ్లాకులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాయని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని బొగ్గు గనులను 1/70 చట్టం ప్రకారం గిరిజనులు లేదా ప్రభుత్వ రంగ సంస్థలే చేపట్టాలని ఆయన అనాన్రు. ప్రైవేట్ వేలానికి వ్యతిరేకంగా కేంద్రంతో ఇప్పటికీ న్యాయపోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు.సింగరేణిలో భూములు కోల్పోయిన నిర్వాసితులపై ఉపముఖ్యమంత్రి స్పందిస్తూ.. భూమితో రైతుకు ఉండే భావోద్వేగ బంధాన్ని గౌరవిస్తూ, మానవతా కోణంలోనే వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.సింగరేణిలో 45 వేల మంది పర్మనెంట్, 35 వేల మంది కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ కార్మికులు జీవనం సాగిస్తున్నారని, వారి సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణి కార్మికులకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే రూ 1 కోటి ఇన్సూరెన్స్ పథకాన్ని తెచ్చామని, అనంతరం దీన్ని విద్యుత్ రంగ సంస్థలైన ఎస్ పిడిసి ఎల్, ఎన్ పిడిసి ఎల్, జెన్కో, ట్రాన్సకో లకూ వర్తింపజేశామన్నారు. ప్రస్తుతం ఈ రక్షణను మరింత పెంచి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరికీ దురదృష్టవశాత్తు ఏదైనా జరిగితే రూ 1.20 కోట్ల ఇన్సూరెన్స్ అందేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు పోడు భూముల పట్టాలు పొందిన గిరిజన రైతులు ఆత్మగౌరవంతో జీవించేలా, తమ భూముల్లో పసిడి పంటలు పండించుకునేందుకు 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఈ పథకం కింద వ్యవసాయ అభివృద్ధి కోసం ఉచితంగా సౌర విద్యుత్ అందించడంతో పాటు బోర్ బావులు, పంపుసెట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలను సైతం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వివరించారు. ప్రస్తుతం వర్షాకాలం (జూలై) అయినప్పటికీ వాతావరణంలో వచ్చిన అసాధారణ మార్పుల వల్ల విద్యుత్ వాడకం ఊహించని విధంగా పెరిగిందని భట్టి తెలిపారు. సాధారణంగా ఈ సీజన్‌లో 11,000 మెగావాట్లు ఉండాల్సిన పీక్ డిమాండ్, కేవలం ఒక్క వారం రోజుల్లోనే సడన్‌గా 50 శాతం పెరిగి 16,600 మెగావాట్లకు చేరిందని అన్నారు. మిడ్ సమ్మర్‌ను తలపించేలా ఈ డిమాండ్ ఉండటం చరిత్రలో ఎన్నడూ లేదన్నారు.విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా ప్రజలకు ఇబ్బంది కలగకుండా 24 గంటలు పనిచేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. గతంలో కరెంట్ సమస్యల కోసం సబ్‌స్టేషన్ల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ అవసరం లేకుండా 1912 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తెచ్చామని అన్నారు. వైద్యారోగ్య శాఖలో 108 తరహాలోనే విద్యుత్ శాఖలో పవర్ అంబులెన్స్ వ్యవస్థను తీసుకొచ్చామని అన్నారు. 1912 కి ఫోన్ చేయగానే.. ట్రాన్స్‌ఫార్మర్, వైర్లు, కట్టర్లు, నిచ్చెన వంటి సామాగ్రి, ఇంజనీర్లు, సిబ్బందితో కూడిన అంబులెన్స్ క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులు పూర్తి చేస్తుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 165 పవర్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వివరించారు. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కలవరం కలిగిస్తున్న 'ఎల్ నినో' వాతావరణ ప్రభావం దేశంతో పాటు తెలంగాణపై కూడా పెద్ద ఎత్తున ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ఈ తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కేవలం మనుషులకే కాకుండా, అడవుల్లోని వన్యప్రాణులకు, జీవజాలానికి తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ ముప్పుపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మీడియా మిత్రులు, బాధ్యతాయుత పౌరులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ ఇతర నాయకులు పాల్గొన్నారు.







## రావిగూడెంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం



ఖమ్మం, నేటి శుభోదయ :::శ్రీరక్ష హాస్పిటల్, ఖమ్మం నెహ్రూ నగర్, కేజిహెచ్ హాస్పిటల్ -- ఖమ్మం మయూరి సెంటర్ ఆధ్వర్యంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ మండలం, రావిగూడెం గ్రామం, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం రావిగూడెం గ్రామంలోని ఎం పిపిఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో, శ్రీరక్ష హాస్పిటల్ (ఖమ్మం -- నెహ్రూ నగర్), కేజిహెచ్ హాస్పిటల్ (ఖమ్మం -- మయూరి సెంటర్) ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిట్టి బాబు ఆధ్వర్యంలో, జుజ్జూరి వెంకటేశ్వర్లు -- సత్యవతి దంపతుల కుమారుడు జుజ్జూరి నాగార్జున, యామిని దంపతుల కుమార్తెలు జోషిత, నియశ్రీల పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని సమాజ సేవా దృక్పథంతో నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డా. గోంగూర వెంకటేశ్వర్లు (డాక్టర్ జివి ), డా. షేక్ ఏడుకొండలు, ఖమ్మం జిల్లా జై గౌడ సంఘం అధ్యక్షులు హనుమంతరావు, కేజిహెచ్ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొని గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి, అవసరమైన వైద్య సలహాలు, జీవనశైలి మార్పులపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌కు గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అనే భావనతో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంఓ సాత్విక్, గజ్జెల శ్రీనివాస్, ఆత్మకూరి నాగేశ్వరావు, అరుణ్ కుమార్, గంజర్ల శ్రీకాంత్, రాయల శ్రీకాంత్, కనితి సరోజిని, కేజిహెచ్ హాస్పిటల్ మేనేజర్ నాగేశ్వరావు, కమలాకర్, ఎర్లీ ఆన్ లైఫ్ సెన్సెస్ మెడికల్ ఎక్విప్‌మెంట్ ప్రతినిధి అంకురావు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడంలో తమ వంతు సహకారం అందించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే సంకల్పంతో శ్రీరక్ష హాస్పిటల్, కేజిహెచ్ హాస్పిటల్ సంయుక్తంగా ఇలాంటి ఆరోగ్య సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా విస్తృతంగా కొనసాగించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# తీపి గురుతుల కలబోత, అంబరాన్నంటిన ఆత్మీయత

- కనులపండువగా అరవింద విద్యాలయం (1987,88) పూర్వ విద్యార్థుల సమ్మేళనం
- మహోన్నత సేవా పతక గ్రహీత, సీఐ శ్రీనివాసరావుకు ఘన సత్కారం- అమెరికా నుంచి విచ్చేసిన మిత్రుడు ఆనంద్‌కు ఉత్సాహభరిత స్వాగతం- బాల్యపు జ్ఞాపకాలతో సందడి చేసిన పాత నేస్తాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎక్కడో వదిలేసిన బాల్యం మళ్లీ కళ్ల ముందుకొచ్చింది. నాలుగు దశాబ్దాల క్రితం నాటి స్మృతులు ఆత్మీయ పలకరింపులతో ప్రాణం పోసుకున్నాయి. పలకల మీద రాసుకున్న అక్షరాలు చెరిగిపోయినా, మనసుల మీద ముద్రించుకున్న స్నేహం చెరగదని ఆ పాత నేస్తాలు నిరూపించారు. నేలకొండపల్లి మండలం అనంతనగర్‌లోని అరవింద విద్యాలయం 1987, 88 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఖమ్మం వైరా రోడ్డులోని త్రివేణీ స్కూల్ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాగిన ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని గతస్మృతుల్లో పరవశించిపోయారు.

### - ఆటపాటలతో సందడి

ఉదయం అల్పాహారం అనంతరం పీఈటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో పూర్వ విద్యార్థులంతా వయసును మరిచిపోయి ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూల్ రోజుల నాటి ఆటలు, పాటలతో ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుక ఏర్పాట్లలో, ముఖ్యంగా క్రీడలు, విందు, బహుమతుల పంపిణీలో తిరుపతి నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన మిత్రురాలు రూపారాణి తీసుకున్న చొరవను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.

### -- ఈ సత్కారం నా జీవితంలో మరువలేనిది

ఈ సందర్భంగా, పోలీసు శాఖలో అద్భుత ప్రతిభ కనబరిచి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే మహోన్నత సేవా పతకం అందుకున్న ఖమ్మం ఇంటెలిజెన్స్ సీఐ చల్లగుండ్ల శ్రీనివాసరావును మిత్రులంతా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆత్మీయ సన్మాన పత్రాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఉద్వేగంతో మాట్లాడుతూ పోలీసు శాఖలో నేను ఎన్నో పతకాలు సాధించినా కూనవరం వరదల్లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చగలిగానంటే ఆ ధైర్యం, క్రమశిక్షణ నాకు ఈ బడిలోనే అలవడ్డాయి. నేను ఎన్ని స్టేట్ మెడల్స్ అందుకున్నా, నా చిన్ననాటి స్నేహితుల చేతుల మీదుగా అందుకుంటున్న ఈ ఆత్మీయ సత్కారం నా జీవితంలో అత్యంత మధురమైనది, చిరస్థాయిగా నిలిచిపోయేదని తన అనుభవాలను పంచుకున్నారు.

### - మళ్లీ కలుసుకోవడం నా అదృష్టం

ఇదే బ్యాచ్‌కు చెందిన మిత్రుడు, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో విద్యనభ్యసించి ప్రస్తుతం అమెరికాలో ఉన్నతస్థాయిలో స్థిరపడిన అవినేని ఆనంద్ ఈ కార్యక్రమానికి హాజరు కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్వాహకులు ఆయనను వేదికపై ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడినా, తన మూలాలు, మిత్రులు ఇక్కడే ఉన్నారన్నారు. తాను ఇండియాకు వచ్చిన సమయంలోనే ఈ కార్యక్రమం జరగడం, దశాబ్దాల తర్వాత అందరినీ మళ్లీ ఇలా కలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. దూరప్రాంతాల్లో ఉన్నా, తమ స్నేహం ఏమాత్రం చెక్కుచెదరలేదని సంతోషం వ్యక్తం చేశారు.

### - కృతజ్ఞతలు తెలిపిన నిర్వాహకులు

కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం, నిర్వాహక బృందం తరఫున టి.ఎస్.రెడ్డి మాట్లాడారు. ఈ సమ్మేళనానికి ఏమాత్రం ఆలోచించకుండా వేదికను సమకూర్చిన త్రివేణీ విద్యాసంస్థల అధినేత వీరేంద్రనాథ్ చౌదరికి, అడుగడుగునా ఏర్పాట్లు పర్యవేక్షించిన ఇన్‌చార్జ్‌లు సందీప్, చార్లెస్‌లకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కార్యక్రమాన్ని ఆద్యంతం హుషారుగా నడిపించిన యాంకర్ విజయశ్రీ, ఆటలు ఆడించిన పీఈటీ శ్యామ్ మాస్టర్, కృష్ణ మోహన్, ఫొటోగ్రాఫర్, దూరప్రాంతాల నుంచి శ్రమకోర్చి విచ్చేసిన పూర్వ విద్యార్థులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తిరిగి మళ్లీ ఇలాగే కలుసుకుందామన్న ఆత్మీయ వీడ్కోలుతో ఈ సమ్మేళనం కనులపండువగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల యం. అప్పారావు, పార్థ సారథి, శివారెడ్డి, లింగారెడ్డి, ఉపేందర్, పాషా, జానకి రామయ్య, తిరుపతి రావు, నాగమణి, శాంత తదితరులు పాల్గొన్నారు.

## జనప్రవాహంగా మారిన ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్.

## ఆషాఢ సారె ప్రభావంతో కిటకిటలాడిన శ్రీ జగన్మాత సన్నిధి



విజయవాడ, జులై 19 (నేటి శుభోదయ):-ఇంద్రకీలాద్రిపై ఉన్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనార్థం భక్తులు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం తో పాటు, ఆషాఢ మాస సారె ఉత్సవాలు జరుగుతుండటంతో ఉదయం 7 గంటల నుంచే భక్తుల రాక విపరీతంగా పెరిగింది. ఒకవైపు ఘాట్ రోడ్, మరోవైపు శ్రీ కనకదుర్గ నగర్ మార్గాల గుండా ఇంద్రకీలాద్రిపైకి అప్రతిహతంగా భక్తుల జనప్రవాహం కొనసాగింది. అసాధారణ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ అధికారులను సమన్వయం చేస్తూ భక్తులకు కల్పిస్తున్న ప్రత్యేక ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించారు.భక్తుల రద్దీ ఒక్కసారిగా అంచనాలకు మించి పోటెత్తడంతో ఆలయ యంత్రాంగం అప్రమత్తమైంది. దేవస్థానానికి చెందిన సిబ్బంది మొత్తం క్య...

# ఇంద్రకీలాద్రిపై ఆషాఢ సారెల కోలాహలం

శ్రీ కనకదుర్గమ్మ సన్నిధికి పోటెత్తిన మహిళా భక్తులు. డిజిటల్ స్కానింగ్ విధానంలో క్యూ లైన్ల క్రమబద్ధీకరణ.మధ్యాహ్నం 3గంటలకే 57 బృందాలుగా విచ్చేసి సారె సమర్పించిన 23,916 మంది భక్తులు.



విజయవాడ, జులై 19 (నేటి శుభోదయ):-శ్రీ కనకదుర్గమ్మవారి క్షేత్రమైన ఇంద్రకీలాద్రిపై ఆషాఢ మాస సారె సమర్పణ ఉత్సవాలు అత్యంత వైభవంగా, శోభాయమానంగా సాగుతున్నాయి.జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారిని తమ ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో పసుపు, కుంకుమలు, గాజులు, చీర, నూతన వస్త్రాల సారెలతో ఇంద్రకీలాద్రికి భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.ఆషాఢ సారె ఉత్సవాల ఐదవ రోజైన ఆదివారం సెలవు దినం కావడంతో దుర్గమ్మ సన్నిధిలో వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన మహిళా భక్తులతో పుణ్యక్షేత్రం జనసముద్రంగా మారింది. గత నాలుగు రోజులతో పోలిస్తే ఈరోజు ఏకంగా రెండు రెట్లు (2 రెట్లు) అధికంగా మహిళలు కొండపైకి విచ్చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు బృందాలుగా తరలివచ్చారు. ఈరోజు 3 గంటలకే 57 భారీ సారె బృందాలు ఇంద్రకీలాద్రికి చేరుకోగా, సదరు బృందాలలో మొత్తం 23,916 మంది భక్తులు అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా సారెను సమర్పించారు. ముఖ్యంగా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా జిల్లా, గోదావరి జిల్లాలు, గుంటూరు, బాపట్ల, నెల్లూరు ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో మహిళలు తరలివచ్చి కనకదుర్గమ్మకు సారె సమర్పించి భక్తిపారవశ్యంలో మునిగితేలారు.సారె సంభారాలతో వచ్చే మహిళా భక్తులకు క్యూ లైన్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం ప్రత్యేక చర్యలు చేపట్టింది. భవానీ అనుగ్రహ దర్శన్ క్యూ లైన్ (రూ. 100/- దర్శనం లైన్) మొత్తాన్ని సారె తీసుకువచ్చే భక్తులకే కేటాయించి, వేగంగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేశారు.రద్దీ అనుసరించి అన్ని క్యూ లైన్లలో కూడా అనుమతించారు.ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్, దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ధర్మకర్తలమండలి సభ్యులు, క్యూ లైన్లను పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సారె బృందాలతో మాట్లాడి, దేవస్థానం తరఫున అందుతున్న వసతులపై ఆరా తీశారు. భక్తులందరికీ అమ్మవారి దర్శనం సులభంగా, భక్తిపూర్వక వాతావరణంలో జరిగేలా ఆలయ సిబ్బంది నిరంతరం సేవలందిస్తున్నారు.భక్తుల రద్దీ కారణంగా మహామండపంలోని 6వ అంతస్తు భక్తులతో పూర్తిగా కిక్కిరిసిపోయింది. క్యూ లైన్ల ద్వారా 6వ అంతస్తుకు చేరుకున్న సారె బృందాల భక్తులకు దేవస్థానం తరఫున వేద పండితులు, అర్చకులు ఉచితంగా ఆశీర్వచనం (ఉచిత ఆశీర్వాదం) అందజేశారు. అమ్మవారికి సారె సమర్పించి, ఆశీర్వచనం, ప్రసాదాలు అందుకున్న భక్తులను, అనంతరం క్రమపద్ధతిలో అన్నప్రసాద స్వీకరణ కోసం ఆలయ అధికారులు ప్రత్యేక క్యూ మార్గాల ద్వారా పంపించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నప్రసాద వితరణ వేగంగా సాగుతోంది.?సారె బృందాల రద్దీని ముందస్తుగా అంచనా వేసి, క్యూ లైన్లను క్రమబద్ధీకరించేందుకు దేవస్థానం యాజమాన్యం సాంకేతిక చర్యను చేపట్టింది. శ్రీ కనకదుర్గ నగర్ వద్ద సారె బృందాలు తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోగానే, ఆ సమాచారం తక్షణమే కొండపై ఉన్న 'స్కానింగ్ పాయింట్' కు చేరేలా అంతర్గత వ్యవస్థను సమన్వయం చేశారు. దీనివల్ల కింద ఎంతమంది భక్తులు సారెతో వస్తున్నారనే సమాచారం కొండపై ఉన్న అధికారులకు ముందే తెలుస్తుండటంతో, దానికి అనుగుణంగా క్యూ లైన్లను మేనేజ్ చేయడం ఆలయ సిబ్బందికి సులువైంది.?భక్తుల రద్దీ ఎంత ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్,ఆలయ అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.ఇంకా సారె సమర్పణ భక్తుల రద్దీ కొనసాగుతుంది. వాహనాలు రాకపోకలు పై నియంత్రణ విధించామని అధికారులు తెలిపారు.

# ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




విజయవాడ, జులై 19 (నేటి శుభోదయ):-ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచడమే కూటమి లక్ష్యం ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, జులై 19 (నేటి శుభోదయ):-యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటోందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.ఆదివారం ఉదయం పటమట హైస్కూల్ రోడ్డులో ఉన్న చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం ఆవరణలో 'బ్రదర్'హుడ్ బ్యాడ్మింటన్ సీజన్--3'ని ఎమ్మెల్యే గద్దె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. క్రీడాకారులకు మరింతగా మేలు చేసేందుకు ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలోనూ క్రీడాకారులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. యవతను అంతా ఒక చోటకు చేర్చి వారిలో క్రీడాస్ఫూర్తిని కగిలిస్తున్నామని గద్దె చెప్పారు. ఏపీ ఊర్దూ అకాడమీ ఛైర్మన్ షుబ్లీ మాట్లాడుతూ ఆరోగ్యకరంగా ఉన్న ముస్లిం అసలైన ముస్లిం అని ప్రవక్త చెప్పారన్నారు. క్రీడలను ప్రోత్సహించడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని పేదలకు కంటి ఆపరేషన్లు, రక్తదానం చేయడం వంటి వాటికి ఖర్చు చేస్తారన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ముమ్మనేని ప్రసాద్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, ఎండి.షరీఫ్, సభాస్, జమీల్, అనిక్, హాజలీ తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ పద్మనాభం ఆశయ సాధనే ఆయనకు నిజమైన నివాళి.

కాపు సమాజం ఐక్యంగా ముందుకు సాగాలి.విజయవాడ నడిబొడ్డున ముద్రగడ పద్మనాభం విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జులై 19 (నేటి శుభోదయ):- గాంధీనగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మాజీ మంత్రి, దివంగత ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కాపు సామాజిక వర్గ నాయకులు, ముద్రగడ పద్మనాభం అభిమానులు, వంగవీటి మోహనరంగా అభిమానులు, బొండా ఉమా అభిమానులు, వివిధ కాపు సంఘాల ప్రతినిధులు పాల్గొని ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ కాపు హక్కులు, రిజర్వేషన్లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత నాయకుడు ముద్రగడ పద్మనాభం అని కొనియాడారు. కాపు సమాజ హక్కుల సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని ఉమా అన్నారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు చిరకాలం ప్రజల్లో సజీవంగా నిలిచిపోతాయని.కాపు సమాజం ఐక్యంగా ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని, త్వరలో విజయవాడలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కాపు నాయకులు, కాపు సంఘాల ప్రతినిధులతో ఒక భారీ సమావేశాన్ని నిర్వహించి, సమాజ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఉమా తెలిపారు.1988లో విజయవాడలో జరిగిన చారిత్రాత్మక కాపునాడు సభను గుర్తు చేస్తూ, ముద్రగడ పద్మనాభం కు విజయవాడతో ప్రత్యేక అనుబంధం ఉందని ఉమా అన్నారు. కాపు సమాజ ఐక్యత కోసం ఆయన చేసిన సేవలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.అదేవిధంగా, ముద్రగడ పద్మనాభం సేవలను చిరస్థాయిగా నిలుపుకునే ఉద్దేశంతో విజయవాడ నగర నడిబొడ్డున ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కాపు సమాజ హక్కుల సాధన కోసం ఆయన ఆశయాలను కొనసాగిస్తూ అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## సెంట్రల్ లో వైభవంగా శ్రీ పూరీ జగన్నాథ స్వామి రథయాత్ర,

## జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రాదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జులై 19 (నేటి శుభోదయ):- విజయవాడ సెంట్రల్ లోని సత్యనారాయణపురం శారదా కళాశాల ఎదురుగా ఆదివారం ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పూరీ జగన్నాథ స్వామి రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. ప్రత్యేక ఆకర్షణగా 5000 కిలోల లడ్డుతో అలంకరించిన రథాన్ని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు శ్రీమతి గద్దె అనురాధ, ఇస్కాన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముందుగా జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇస్కాన్ ప్రతినిధులు పలువురికి శ్రీమద్భగవద్గీత గ్రంథాలను బహుకరించారు. తరువాత బొండా ఉమా కొబ్బరికాయ కొట్టి రథయాత్రను ప్రారంభించడమే కాకుండా స్వయంగా రథాన్ని లాగుతూ భక్తులతో కలిసి పాల్గొన్నారు.భజనలు, హరినామ సంకీర్తనలు, కీర్తనల నడుమ సాగిన రథయాత్రలో వేలాది మంది భక్తులు ఉత్సాహంగా పాల్గొని జగన్నాథ స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పరిసర ప్రాంతమంతా భక్తిరసంతో నిండిపోయింది.ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ, ఇస్కాన్ సంస్థ ప్రతి ఏడాది నిర్వహించే జగన్నాథ రథయాత్ర భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. భక్తి, ఆధ్యాత్మికత మనిషిలో మానవీయ విలువలను పెంపొందించి సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఇస్కాన్ ప్రతినిధులు, స్థానిక నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులను ప్రత్యేకంగా అభినందించారు.జగన్నాథ స్వామి వారి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే స్వామివారి దివ్య ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, దేశం సుభిక్షంగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖ నగరంలో గల ఆరిలోవ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన

- నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.




( నేటి శుభోదయ జులై : 20 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) ఆరిలోవ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ పోలీస్ స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు , స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించాలని ఆదేశించారు, మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనీ ఆదేశించారు, స్టేషన్ నందు ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొని , ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, గంజాయి రవాణాదారులను అరెస్ట్ చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియ జేశారు.

## శివ వృద్ధాశ్రమంలో ఉచితంగా హోమియోపతి మందులు పంపిణీ చేసిన మానవతా విజయవాడ శాఖ



విజయవాడ, జులై 19 (నేటి శుభోదయ):-మానవత స్వచ్ఛంద సేవా సంస్థ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం తాడిగడప గ్రామంలోని శివ వృద్ధాశ్రమాన్ని అధ్యక్షులు నందిగం రఘునాథం, సహాయ కార్యదర్శి జవ్వాజి శ్రీనివాసరావు లు సందర్శించి, వృద్ధాశ్రమంలో ఉన్న వారికి హోమియో మందులను ఉచితంగా అందజేసారు.ముఖ్యంగా కరోనా రాకుండా వడదెబ్బ తగలకుండా, హోమియో మందులను అందజేసి నందిగం రఘు నాథం తగిన సూచనలను, సలహాలను ఇచ్చారు. అనంతరం అక్కడ ఉన్న వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు అందజేసారు.

# రియా బోల్డ్ డెనిమ్ లుక్ వైరల్



ఊహించనిది జరిగితే దానిని ఎదుర్కోవడమే ధైర్యవంతుని లక్షణం. అలాంటి ధైర్యం తనకు ఉందని నిరూపించింది రియా చక్రవర్తి. తూనీగ తూనీగ సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన రియా చక్రవర్తి బాలీవుడ్ యువహీరో సుశాంత్ సింగ్ తో ప్రేమాయణం సాగించడం, డ్రగ్స్ స్కామ్, మనీలాండరింగ్‌లో తన పేరు వినిపించడం, అనంతరం సుశాంత్ ఆత్మహత్య వగైరా సంచలనాలు అయ్యాయి. ఈ కేసులో రియా చక్రవర్తి అరెస్టయి జైలులో కొన్ని నెలలపాటు ఉండాల్సి వచ్చింది. ప్రస్తుతం బెయిల్ పై బయటే ఉన్న రియా తిరిగి తన జీవితాన్ని కొత్త కోణంలో చూపించేందుకు చేయని ప్రయత్నం లేదు. రియా చక్రవర్తి తన మాజీ ప్రియుడు, నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ జూన్ 2020లో మరణించిన తర్వాత తనపై వచ్చిన అభియోగాలు క్లియర్ కావడానికి ముందు కొంతకాలం జ్యుడీషియల్ రిమాండ్‌లో కూడా ఉంది. దీనిపై అప్పట్లో హ్యూమన్స్ ఆఫ్ బాంబేతో మాట్లాడిన రియా, వీటన్నింటికీ ముందు తాను భ్రమలతో కూడుకున్న ఆశావాదిని అని తెలిపింది. తాను ఎప్పుడూ తన పనిని ఆస్వాధించాలనుకుంటానని, ఎలాంటి లక్ష్యాలు లేకుండా ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటానని రియా చక్రవర్తి అన్నారు. ఆరోపణల కారణంగా..దేశం మొత్తం నాపై ఎలాంటి అభిప్రాయాన్ని కలిగి ఉంటుందో, మంచి లేదా చెడును మరచిపోతుందని నేను కచ్చితంగా ఊహించలేను! నటిగా కూడా నా ఆశయం ఎప్పుడూ నంబర్ 1 కాదు.. నేను ఒక క్రాఫ్ట్‌గా నటనను ఆస్వాధించడం ప్రారంభించాను. దాని గురించి లక్ష్యాలు లేవు. జగరబోయేదానికి ఎవరూ నన్ను సిద్ధం చేయలేదు. వారు నన్ను.. చుడైల్, కాలా జాదు కర్నే వాలీ, నాగిన్ లాంటి పేర్లతో పిలుస్తారు.. కానీ నేను దేనినీ నిజంగా పట్టించుకోను. ఇలాంటివి ఇంతకుముందు నన్ను కలవరపెట్టేవి కానీ ఇప్పుడు కాదు! అని తెలిపింది. అయితే రియా తన జీవితాన్ని తిరిగి పొందాలంటే %-%క్షమించే మార్గం%-%లో వెళ్ళవలసిందిగా భావించానని, దాదాపు బలవంతంగా ఇది జరిగిందని చెప్పింది. జరిగి నదంతా క్షమించాలని నా హృద యంలో ఉంటుందని నేను అనుకోలేదు. కానీ నేను చాలా కాలంగా చాలా కోపంగా ఉన్నందున క్షమాగుణం సింపుల్ మార్గంగా మారింది. నాకు వచ్చిన కోపం అంతా గట్ సమస్యలు.. అసిడిటీ మాత్రమే. నేను దాదాపు మూడేళ్లపాటు ఎసిడిటీతో చాలా బాధపడ్డాను. క్షమాపణ ఒక్కటే ఆప్షన్‌గా మారింది. నేను దాదాపు క్షమాపణ మార్గంలోకి వెళ్ళవలసి వచ్చింది.. అని తెలిపింది. 2020లో సుశాంత్ మరణించిన తర్వాత, రియా అతడి ఆత్మహత్యకు ప్రేరేపించిందని ఆరోపణలు వచ్చాయి. మనీలాండరింగ్ ఆరోపణలపై రియాను ఆమె సోదరుడు షోక్‌ను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రశ్నించింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కేసును స్వాధీనం చేసుకున్న తరువాత, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) సుశాంత్‌కు గంజాయి సరఫరా చేశారనే ఆరోపణతో రియాను ఆమె సోదరుడిని అరెస్టు చేసింది. అయితే సుశాంత్ డ్రగ్స్ వ్యసనానికి రియా ఆర్థిక సహాయం చేసిందనే ఎన్‌సిబి సిద్ధాంతాన్ని బాంబే హైకోర్టు తిరస్కరించింది. రియా వరుస ఫోటోషూట్లు: రియా చక్రవర్తి ఇటీవల గతాన్ని మరిచి యాక్టివ్ గా ఉంటోంది. సోషల్ మీడియాల్లో నిరంతరం తన లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ అభిమానుల్లో ఉత్సాహం నింపుతోంది. ఒక వివాదం తర్వాత తనకు అవకాశాలిచ్చేవారు కరువయ్యారు. కానీ మొక్కవోని దీక్షతో తన వంతు ప్రయత్నాలను ఆపడం లేదు. ఇటీవల సోషల్ మీడియాల్లో రియా గ్లామ్ ఫోటోగ్రాఫ్స్ వేగంగా వైరల్ అవుతున్నాయి. తాజా ఫోటోషూట్ లో రియా డెనిమ్స్ లో స్టన్నింగ్ లుక్ తో కనిపించింది. ఓవైపు డెనిమ్స్ ధరించినా ఇన్నర్ అందాలను ఎలివేట్ చేయడంలో రియా ఎక్కడా తగ్గలేదు. మెడలో గోల్డ్ పెండెంట్ చైన్ రియా అందాలను స్పైసప్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలోకి దూసుకెళుతున్నాయి.



## జీవనశైలి, ఆహారం హోమియోపతి చికిత్సల ప్రభావాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి?

లైఫ్ : పిల్లలు, గర్భిణీ స్త్రీలకు హోమియోపతి సురక్షితమేనా..?హోమియోపతి ప్రత్యేకించి ప్రభావవంతంగా ఉండే నిర్దిష్ట పరిస్థితులు లేదా వ్యాధులు ఏమైనా ఉన్నాయా? చికిత్స ప్రక్రియలో హోమియోపతి ప్రాక్టీషనర్ ఏ పాత్ర పోషిస్తాడు? హోమియోపతి మందులు ఎలా తయారు చేస్తారు? సాంప్రదాయ వైద్యంతో పోలిస్తే హోమియోపతి వైద్యం ఎలా పనిచేస్తుంది? దీర్ఘకాలిక రోగాలకు హోమియోపతి మందులు ప్రభావవంతంగా పనిచేస్తాయా? హోమియోపతి మందులు పనిచేసే విషయంలో శాస్త్రీయ ఆధారాలేమైనా ఉన్నాయా..? సాంప్రదాయ వైద్య చికిత్సలతో పాటు హోమియోపతి మందులు తీసుకోవచ్చా..? క్యాన్సర్ కు హోమియోపతిలో చికిత్స ఉందా..? దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు హోమియో వైద్యంతో తగ్గుతాయా..? హోమియో మందులు తీసుకుంటే ఏమేమి తినకూడదు..? హోమియోపతి వైద్య విధానంలో ఎలాంటి వ్యాధులు తొందరగా తగ్గుతాయి..? అల్లోపతి మందులతో పాటు హోమియోపతి మందులు వాడొచ్చా..? దీనివల్ల ఏమైనా ఇబ్బందులు వస్తాయా..? హోమియో మందులు వాడేటప్పుడు ఆహార నియమాలు పాటించాలా..?హోమియోపతి అంటే ఏమిటి..?అది ఎలా పని చేస్తుంది? హోమియోపతి మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు ఏమిటి? హోమియోపతి చికిత్స ఫలితాల విషయంలో సాధారణంగా ఎంత సమయం పడుతుంది..? ఒక నిర్దిష్ట పరిస్థితికి హోమియోపతి నివారణను ఎలా ఎంచుకోవాలి? హోమియోపతి చికిత్స ద్వారా ఎలాంటి వ్యాధులు తొందరగా నయమవుతాయి..? ఈ అంశాలకు సంబంధించి ప్రముఖ హోమియో వైద్య నిపుణులు మధు వారణాసి సాక్షిలైఫ్ కు వివరించారు. ఈ కింది వీడియో చూసి ఆ విశేషాలు ఆయన మాటల్లోనే తెలుసుకోండి.




గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.







## చీరందంలో షేక్ చేసిన షాకింగ్ బ్యూటీ!

బాలీవుడ్ బ్యూటీ ఫాతిమా షనా షేక్ సుపరిచితమే. చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ 'దంగల్' సినిమాతో దేశమంతా ఫేమస్ అయింది. ఆ ఒక్క పాత్ర ఫాతిమా బాలీవుడ్ కెరీర్ నే మార్చేసింది. గీతా ఫోగాట్ పాత్రలో అమ్మడు అభినయించిన తీరు గొప్ప పేరును తీసుకొచ్చింది. ఆ పాత్రలో ఫాతిమా సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ ఎన్నో ప్రశంసలు తెచ్చి పెట్టింది. ఆ సినిమా తర్వాత నటిగా బిజీ అయింది. / అంతకుముందు మెయిన్ లీడ్స్ లో కొన్ని సినిమాలు చేసినా..ఏ సినిమా తీసుకురాని గుర్తింపు దంగల్ తీసుకొచ్చింది. ఆ రకంగా ఫాతిమ కెరీర్ లో దంగల్ ఓ గొప్ప చిత్రంగా నిలిచిపోయింది. ఇప్పటికీ అదే క్రేజ్ తో అవకాశాలు అందుకుంటుంది. కానీ ఆ రేంజ్ సక్సెస్ మాత్రం రావడం లేదు. -థగ్స్ ఆఫ్ హిందుస్తాన్- ..-లుడో-.. -సురాజ్ పే మంగల్ బారీ -.. -అజీబ్ దస్తాన్స్ -..-థార్-..-ధక్ ధక్- లాంటి సినిమాలు చేసినా కలిసి రాలేదు. గతేడాది రిలీజ్ అయిన సామ్ బహదూర్ మాత్ర ఊరటనిచ్చిన చిత్రంగా నిలిచింది. వీటన్నింకటే ముందే అమ్మడు టాలీవుడ్ లో %-%నువ్వు నేను ఒకటవుదాం- అనే చిత్రంలో నటించింది. ఆ సినిమా సక్సెస్ అయి తెలుగులో అవకాశాలు వచ్చి ఉంటే ఇక్కడే ఉండేదేమో. కానీ అలా జరగలేదు. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండటం రేర్. అప్పుడప్పుడు ఫోటోలు పోస్ట్ చేసినా? పద్దతైన ఫోటోలతోనే మెప్పించే ప్రయత్నం చేస్తుంది. అమ్మడు గ్లామర్ షోకి దూరంగా ఉంటుంది. చాలా రేర్ గానే స్కిన్ షో చేస్తుంది. తాజాగా ఫాతిమా చీరందంలో తళుకులీనింది. లైట్ పింక్ బ్యాక్ గ్రౌండ్ ని మ్యాచ్ చేస్తూ క్రీమ్ కలర్ సారీలో ఒదిగిపోయింది. షోల్డెర్ లెజ్ బ్లౌజు సొగసైన ఫోజులిచ్చింది. చెవులకు దిద్దులు ధరించింది అమ్మడి మ్యాకప్ అలకంరణ ప్రతీది మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఈసారి మాత్రం కాస్త స్కిన్ షోకి ఛాన్స్ ఇచ్చింది. టోన్డ్ బాడీని హైలైట్ చేసే ప్రయత్నం చేసింది. నడుము ఒంపు సొంపుల్లో యద అందాలతో మైమరిపించింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.

## రకుల్ వేగం అక్కడా తగ్గినట్లుందే!



గడిచిన రెండేళ్ల కాలంలో రకుల్ ప్రీత్ సింగ్ ఏ రేంజ్ లో సినిమాలు చేసిందో చెప్పాల్సిన పనిలేదు. వచ్చిన ఏ అవకాశాన్ని విడిచిపెట్టలేదు. చిన్న పెద్ద అనే సినిమా లేకుండా పనిచేసింది. ఒకానొక దశలో అమ్మడి వేగం చూసి కిలాడీ అక్షయ్ కుమార్ నే పక్కకు నెట్టేస్తుందా? అన్న సందేహం సైతం తెరపైకి వచ్చింది. అంతటి ఇబ్బడి ముబ్బడిగా సినిమాలు చేసింది. అయితే 2024లో మాత్రం ఆ వేగంగా బాగా తగ్గింది. / ఇప్పటి వరకూ ఈ ఏడాది కేవలం - ఆయలాన్-, - ఇండియన్-2 - సినిమాలతో మాత్రమే ప్రేక్షకుల ముందుకొచ్చింది. వీటిలో ఆయలాన్ మాత్రమే సక్సెస్ అయింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఇండియన్-2 మాత్రం డిజాస్టర్ గా మిగిలింది. మరి ప్రస్తుతం అమ్మడి లైనప్ ఎలా ఉంది? అంటే పూర్తిగా డల్ గానే కనిపిస్తోంది. %-% ఇండియన్ -2 - కి కంటున్యూటీగా -ఇండియన్-3%-% లోనూ కనిపిస్తుంది. కాబట్టి ఆ చిత్రాన్ని కౌంట్ చేయాల్సిన పనిలేదు. మరి చేతిలో ఉన్న సినిమా లెక్క? ఏంటి అంటే కేవలం ఒక్క చిత్రం మాత్రమే ఉంది. అదే %-%దే దే ప్యార్ దే-2%-%. ఈ సినిమా తప్ప ఇంకే సినిమా చేతిలో లేదు. ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ అవుతుంది. అంతవరకూ రకుల్ సినిమాల కోసం ఎదురు చూడాల్సిన పనిలేదు. మొత్తంగా చూస్తే రకుల్ డైరీ ఇప్పుడు పూర్తి ఖాళీగా కని పిస్తుంది. సక్సెస్ వస్తే తప్ప కొత్త సినిమాలు వచ్చే పరిస్థితి కనిపించలేదు. ఇక సోషల్ మీడియాలో మాత్రం అమ్మడు నిత్యం యాక్టివ్ గానే కొనసాగుతుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాళ్లను హీటెక్కిస్తుంది. పెళ్లైనా అమ్మడు ఏమాత్రం వేగం తగ్గించలేదు. తాజాగా ఎల్లో ఇండియా కవర్ పేజీపై తళుక్కున మెరిసింది. బ్లూ కాంబినేషన్ దుస్తుల్లో మిరుమిట్లు గొలుపుతుంది. అమ్మడి మ్యాకప్ అలంకరణ ప్రతీది రకుల్ బ్యూటీని అంతకంతకు రెట్టింపు చేసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మా



EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH-515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016